18వ వసంతంలోకి..
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
గురువారం 26 సెప్టెంబరు 2024 పేజీలు 8



## అనారోగ్యంతో మాగుంట పార్వతమ్మ కన్నుమూత

నెల్లూరులోని నివాసంలో భౌతికకాయానికి ప్రముఖుల నివాళులు

3 లో...

# జనసేనలో 'జగడం'






- బాలినేని రాకతో రగిలిన అసమ్మతి జ్వాలలు
- తీవ్రంగా వ్యతిరేకిస్తున్న ఒంగోలు తమ్ముళ్ళు
- బాలినేని స్వాగత ఫ్లెక్సీల చించివేత
- అధ్యక్షులు రియాజ్ ఫొటో లేకపోవడంపై ఆగ్రహం
- అధినేత పవన్ కళ్యాణ్ నిర్ణయాన్ని స్వాగతిస్తాం
- బాలినేని అవినీతిపై ఇప్పటికీ నేను చర్చకు సిద్ధం: అధ్యక్షులు షేక్ రియాజ్
- ఫ్లెక్సీలు చించే సంస్కృతి మాకు లేదు: దామచర్ల

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రశాంతంగా ఉండే ప్రకాశం జనసేనలో జగడం తారాస్ధాయికి చేరింది. నేడు మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ సమక్షంలో జనసేనలోకి చేరబోతున్నారు. దీంతో ఒంగోలులో టిడిపి, జనసేనలో అసమ్మతి జ్వాలలు ఎగిసిపడుతున్నాయి. జనసేనలోకి బాలినేని రాకను వ్యతిరేకిస్తున్నారు. ఈ క్రమంలో ఒంగోలులో ఏర్పాటు చేసిన స్వాగత ఫ్లెక్సీలను గుర్తు తెలియని వ్యక్తులు చించి వేయడంతో ఆ వివాదం మరింతగా

మిగతా 3లో

# వంద రోజుల్లోనే అద్భుత పాలన

- పేదల అభివృద్ధి, సంక్షేమమే కూటమి లక్ష్యం
- ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు
- 'ఇది మంచి ప్రభుత్వం'లో మంత్రి డోల శ్రీబాల వీరాంజనేయ స్వామి



కొండేపి, మేజర్‌న్యూస్ : పేదల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. బుధవారం ఉదయం కొండపి నియోజక వర్గ కేంద్రంలో జరిగిన 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం సందర్భంగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. బాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియాతో కలసి ప్రతి ఇంటికి వెళ్లి 100 రోజుల ప్రభుత్వ పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రతి

మిగతా 3లో

## పర్చూరు ప్రభుత్వ వైద్యశాలకు అరుదైన గౌరవం

జాతీయ స్థాయి ప్రత్యేక గుర్తింపుపై వైద్య బృందానికి ఎమ్మెల్యే ఏలూరి అభినందనలు



7 లో...

# ఎవరైతే నాకేంటి..?!

- ఇదీ జడ్పీ సిసి బాజీ దురుసైన వ్యవహార తీరు
- జిల్లా పరిషత్ పనితీరు అస్తవ్యస్తం
- నా ఇష్టం ప్రజాప్రతినిధులను గౌరవించను
- ఎమ్మెల్యే, మంత్రులు చెప్పినా లెక్కలేదు
- జడ్పీ ఛైర్‌పర్సన్ వెంకాయమ్మ చెబితేనే చేస్తాం
- ప్రజలతో దురుసుగా ప్రవర్తిస్తున్న జిల్లా పరిషత్ సిసి బాజీ
- జిల్లా పరిషత్‌పై, సీసీపై జిల్లా యంత్రాంగం దృష్టి సారించాలి



సూర్య ప్రతినిధి, ఒంగోలు

నేను జడ్పీ సీసీని నేను చెప్పిందే వేదం.. మా బాస్ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ చెబితేనే ఫైలు ముందుకు వెళ్తాది.. లేదంటే చెత్తకుండీలో వేస్తాం అంటూ ప్రజలతో దురుసుగా ప్రవర్తిస్తున్న జిల్లా పరిషత్ సిసి బాజీ వ్యవహార తీరిది. ఎమ్మెల్యేలు మంత్రులు మాట కూడా నేను లెక్క చేయనంటూ సమస్యల మీద జిల్లా పరిషత్ కార్యాలయానికి వెళ్లిన ప్రజలపై మండిపడుతున్న జడ్పీ సీసీపై తక్షణమే జిల్లా యంత్రాంగం దృష్టి సారించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

జిల్లా పరిషత్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న జిల్లా పరిషత్ సిసి బాజీ వ్యవహార శైలి రోజురోజుకు మితిమీరిపోతుంది. కార్యాలయానికి నేనే బాస్‌ని మాకు చైర్‌పర్సన్ నాకు పూర్తి హక్కులు అప్పగించారు. కార్యాలయంలోకి ఎవరు వచ్చినా ముందు నన్ను కలవాల్సిందే అంటూ దురుసుగా ప్రవర్తిస్తున్నాడు. ఎమ్మెల్యేలు, మంత్రులను సైతం నేను లెక్క చేయను వారు ప్రజలతో ఎన్నుకోబడితే నేను వారి మాట వినవలసిన అవసరం నాకు లేదు. ఎమ్మెల్యేలు, మంత్రులు సిఫారసు చేస్తే అట్టే ఫైళ్లను చెత్తకుండీలో వేస్తాం

మిగతా 3లో

## జాయింట్ సబ్ రిజిస్ట్రార్ హేమలత సస్పెన్షన్

3 లో...

అంత్యక్రియలు



జననం 27-7-1947
మరణం 25-09-2024

శ్రీమతి మాగుంట పార్వతమ్మ గారు
W/o. లేట్ మాగుంట సుబ్బరామిరెడ్డి గారు

మహోన్నత వ్యక్తిత్వము కలిగిన మనసున్న మంచి మనుషులు, ఒంగోలు మాజీ పార్లమెంటు సభ్యులు కీ. శే. మాగుంట సుబ్బరామిరెడ్డి గారి సతీమణి మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే శ్రీమతి మాగుంట పార్వతమ్మ గారు సెప్టెంబరు 25వ తేది బుధవారం ఉదయం 6.10 నిమిషాలకు పరమపదించారు. వారి అంతిమ సంస్కారాలు సెప్టెంబరు 26వ తేదీ గురువారం మధ్యాహ్నం 3.00 లకు సరస్వతినగర్‌లోని వారి స్వగృహమునందు నిర్వహించబడును.

వారి అంతిమయాత్ర సెప్టెంబరు 26వ తేదీ గురువారం సాయంకాలం 4.00 గంటలకు సరస్వతీనగర్‌లోని కీ. శే. మాగుంట సుబ్బరామిరెడ్డి వారి స్వగృహం నుండి బయలుదేరును. కావున తెలియజేయడమైనది.

కుటుంబసభ్యులు

మాగుంట సుబ్బరామ్‌రెడ్డి (మనవడు)
మాగుంట మమత (కోడలు)
ఆనం శివకుమార్‌రెడ్డి (అల్లుడు)
ఆనం సుమాలిని (కుమార్తె)
మాగుంట శ్రీనివాసులురెడ్డి, పార్లమెంట్ సభ్యులు, ఒంగోలు
మాగుంట కిరణ్‌రెడ్డి
మాగుంట రాఘవరెడ్డి
మాగుంట నిఖిల్‌రెడ్డి
సిద్ధవరపు సుహాసిని (ఆడపడుచు)
సిద్ధవరపు మధుసూదన్‌రెడ్డి (అన్న)




## 'స్వచ్ఛ భారత్ స్ఫూర్తి'తో ఒంగోలును సుందరంగా తీర్చిదిద్దుతాం: ఎమ్మెల్యే దామచర్ల

ఒంగోలు, మేజర్‌న్యూస్: స్వచ్ఛ భారత్ స్ఫూర్తితో ఒంగోలు నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దుతామని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ అన్నారు. 'స్వచ్ఛతా హీ సేవా' కార్యక్రమంలో భాగంగా స్థానిక డీమార్ట్ కూడలిలో ఇనుప వ్యర్థాలతో రూపొందించిన నెమలి విగ్రహాన్ని బుధవారం కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, మేయర్ గంగాడ సుజాతలతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా దామచర్ల జనార్ధన్‌రావు మాట్లాడుతూ గతంలో స్వచ్ఛ భారత్, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలలో ఒంగోలు నగరం అవార్డులు కూడా గెలుచుకుందన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఎవరైతే నాకేంటి..?!

**మొదటి పేజీ తరువాయి** అంటూ ప్రజలతో దురుసుగా ప్రవర్తిస్తున్నాడు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ వెంకాయమ్మ చెబితే ఎంతటి పనైనా సెకండ్లలో చేసి చూపిస్తానంటూ కార్యాలయానికి వెళ్ళిన ప్రజలతో అంటున్నాడు. జిల్లా పరిషత్ కార్యాలయంలో డిప్యూటీ సీఈవో హనుమంతరావును కలవడానికి సూర్య మేనేజర్ గొట్టిపాటి నాగేశ్వరరావు వారి బంధువులతో కలిసి కార్యాలయానికి వెళ్లారు. అంతలోనే జడ్పి సిసి బాజీ ఆవేశంగా కార్యాలయంలోని రూంలోకి వచ్చి చైర్‌పర్సన్ ఆదేశాలు ఉంటేనే లోపలికి రండి లేకపోతే మీరు ఎవరు మాట్లాడడానికి అని దురుసుగా ప్రవర్తించి టిడిపి నాయకులు దౌర్జన్యం చేశారంటూ తిరిగి చెప్పడం సరైనది కాదని అక్కడ కార్యాలయంలో ఉన్న ఉద్యోగులు, ప్రజలు అంటున్నారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న బాజీపై జిల్లా యంత్రాంగం ప్రజాప్రతినిధులు, తక్షణమే చొరవ తీసుకొని అతనిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు కోరుతున్నారు.




# అనారోగ్యంతో మాగుంట పార్వతమ్మ కన్నుమూత

### నెల్లూరులోని నివాసంలో భౌతికకాయానికి ప్రముఖుల నివాళులు

ఒంగోలు, మేజర్‌న్యూస్: స్వర్గీయ మాగుంట సుబ్బరామిరెడ్డి సతీమణి మాగుంట పార్వతమ్మ అనారోగ్యంతో బుధవారం కన్నుమూశారు. పార్వతమ్మ మృతితో ఎంపి మాగుంట శ్రీనివాసులరెడ్డి కుటుంబంలో విషాదం అలుముకుంది. నెల్లూరులోని వారి నివాసం వద్ద ఉంచిన పార్వతమ్మ భౌతికకాయానికి ప్రముఖులు నివాళులర్పించారు. మాగుంట కుటుంబాన్ని పరామర్శించారు. ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కొవ్వూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, రూప్ యాదవ్, నెల్లూరు జెడ్పీ చైర్మన్ అరుణమ్మ, కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణా రెడ్డి, నెల్లూరు మాజీ పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డి, కందుకూరు మాజీ ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావు సోదరుడు పోతుల నరసింహారావు, మాజీ


మంత్రి, కాంగ్రెస్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు రఘువీర రెడ్డి, నాయకులు, మాగుంట అభిమానులు పెద్దయెత్తున విచ్చేసి ఘన నివాళులర్పించారు.





# జనసేనలో 'జగడం'

**మొదటి పేజీ తరువాయి** ముదిరింది. తన అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు, తన స్వంత ప్రయోజనాల కోసమే జనసేనలోకి వస్తున్నారని తీవ్ర స్థాయిలో తెలుగు తమ్ముళ్ళలతో పాటు కొందరూ జనసైనికులు విమర్శలు గుప్పిస్తున్నారు. ఏకంగా తెలుగు యువత బుధవారం ప్రకాశం భవనం దగ్గరలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళన చేపట్టారు. బాలినేని రాకను నిరసిస్తూ చెవుల్లో పువ్వులు పెట్టుకొని నిరసనను తెలియజేశారు.



### బాలినేని స్వాగత ఫ్లెక్సీలు చించివేత

మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి నేడు పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ సమక్షంలో జనసేనలోకి చేరబోతున్నారు. ఈ క్రమంలో ఒంగోలు నగరంలో జనసేనలోకి బాలినేనికి స్వాగతం పలుకుతూ స్వాగత ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. పలు ప్రధాన కూడళ్లలో మంగళవారం రాత్రి ఫ్లెక్సీలు కట్టారు. ఉదయానికి ఆ ఫ్లెక్సీల్లో ఉన్న బాలినేని బొమ్మను చించివేసి ఉంది. పవన్ కల్యాణ్ ఫోటోలు మాత్రం చెక్కుచెదరలేదు.

### జిల్లా ఎస్పీకి బాలినేని ఫిర్యాదు

స్వాగత ఫ్లెక్సీలు చించివేతపై మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. జనసేనలోకి వెళుతున్న క్రమంలో నగరంలో అభిమానులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు చించివేశారని ఎస్పీకి వివరించారు. వారిని గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని ఎస్పీని కోరినట్లు బాలినేని మీడియాకు తెలియజేశారు.

### అధినేత నిర్ణయాన్ని స్వాగతిస్తాం: రియాజ్

జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఏ నిర్ణయం తీసుకున్నా తాము స్వాగతిస్తామని ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన అధ్యక్షులు షేక్ రియాజ్ వెల్లడించారు. ఒంగోలు నుండి మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, ప్రముఖ పారిశ్రామికవేత్త కంది రవిశంకర్‌తో పాటు పలువురు నేడు జనసేన పార్టీలోకి చేరుతున్నట్లు తెలిపారు. పార్టీ అధిష్టానం చెప్పిన విధంగా తాము నడుచుకుంటామని పేర్కొన్నారు. పవన్ కల్యాణ్ నాయకత్వంలోనే తాము నడుస్తాం తప్పా ఇక్కడ ఎవరి నాయకత్వం ఉండదని స్పష్టం చేశారు. గతంలో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డిపై అవినీతి అరోపణలు, ఫిర్యాదులు చేశాం, ఇప్పటికీ దానికి కట్టుబడి ఉన్నానని పేర్కొన్నారు. ఎవ్వరూ పార్టీలోకి వచ్చినా అంతిమంగా పవన్ కళ్యాణ్ నాయకత్వంలోనే పని చేయాలని రియాజ్ సూచించారు. ఒంగోలులో బాలినేని ఫ్లెక్సీలు చించివేతతో జనసేనకి సంబంధం లేదని స్పష్టం చేశారు.

### ఫ్లెక్సీలు చించే సంస్కృతి మాకు లేదు: ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్

ఫ్లెక్సీలు చించే సంస్కృతి మా పార్టీ కార్యకర్తలకు లేదని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ స్పష్టం చేశారు. ఒంగోలులో బాలినేని ఫ్లెక్సీల చించివేతకు మాకు ఎటువంటి సంబంధం లేదన్నారు. అనవసరంగా మాపై విమర్శలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. వాస్తవాలు తెలుసుకోకుండా జడ బాలనాగేంద్రం నోటికి ఇష్టమెచ్చినట్లు మాట్లాడటం సరికాదన్నారు. పోలీసులకు ఫిర్యాదు చేసి దోషులను గుర్తించాలని, వారిపై చర్యలు తీసుకోవాలని సూచించారు.

# జాయింట్ సబ్ రిజిస్ట్రార్ హేమలత సస్పెన్షన్

ఎర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: ఎర్రగొండపాలెం జాయింట్ సబ్ రిజిస్ట్రార్ హేమలత సస్పెండ్ అయ్యారు. స్థానికంగా ఓ భూమి రిజిస్ట్రేషన్‌కు సంబంధించి నిబంధనలకు విరుద్ధంగా ఆమె వ్యవహరించారంటూ 'భూమి లేకపోతేనేం.. రిజిస్ట్రేషన్ చేస్తాం! ' అనే శీర్షికతో బుధవారం ఒక దినపత్రికలో వార్తా కథనం వచ్చింది. దీనిపై విచారణ జరిపి వాస్తవ నివేదికను ఇవ్వాలని జిల్లా రిజిస్ట్రార్ ఏ.బాలాంజనేయులును కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. పత్రికా కథనం వాస్తవమేనని, ప్రభుత్వ రికార్డులలో లేని సర్వే నంబరు(557-3)తో సదరు భూమిని రిజిస్ట్రేషన్ చేసినట్లు జిల్లా రిజిస్ట్రార్ నిర్ధారించి కలెక్టరుకు నివేదిక సమర్పించారు. అక్రమాలకు పాల్పడిన వారిని ఉపేక్షించవద్దని కలెక్టర్ స్పష్టం చేయడంతో ఈ నివేదికను ఆధారంగా చేసుకుని జాయింట్ సబ్ రిజిస్ట్రార్ హేమలతను సస్పెండ్ చేస్తూ స్టాంప్స్, రిజిస్ట్రేషన్ల శాఖ డి.ఐ.జి. పుష్పలత బుధవారం రాత్రి ఆదేశాలు జారీ చేశారు. విచారణ అనంతరం హేమలతపై క్రిమినల్ కేసు కూడా నమోదు చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

# వంద రోజుల్లోనే అద్భుత పాలన

**మొదటి పేజీ తరువాయి** గడపలోనూ ఇది మంచి ప్రభుత్వం, మనసున్న ప్రభుత్వం అంటూ మంత్రితో ఆయా కుటుంబ సభ్యులు మమేకమయ్యారు. 'ఇది మంచి ప్రభుత్వం' కరపత్రాలను, స్టిక్కర్లను మంత్రితో కలిసి స్థానిక నాయకులు, అధికారులు ప్రతి ఇంటికి అందించారు. ఈ సందర్భంగా కొండపిలో 50 లక్షలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్లు, కాలువల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో మంత్రి మాట్లాడుతూ 100 రోజులు పూర్తి చేసుకున్న ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తూ 'ఇది మంచి ప్రభుత్వం' అని ప్రజలతో అనిపించుకుంటుందని తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధి పథంలో నడపడానికి గొప్ప విజన్ నాయకుడు, పరిపాలన దక్షతకలిగి దూరదృష్టి ఉన్న నాయకుడు మనకు ముఖ్యమంత్రిగా ఉన్నందున అభివృద్ధి సంక్షేమంలో రాష్ట్రం ముందుకు దూసుకెళుతుందన్నారు. ఈ వంద రోజుల పాలనలో జిల్లాలో రూ.10 కోట్లతో మూడు సాంఘిక సంక్షేమ హాస్టల్ బిల్డింగ్‌లకు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. కొండపిలోని గురుకుల పాఠశాలకు 13 లక్షలు, సోషల్ వెల్ఫేర్ హాస్టల్‌కు 14 లక్షలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద సిమెంటు రోడ్లు, సైడు కాలువల నిర్మాణానికి 143 కోట్ల రుపాయలు మంజూరైనట్లు మంత్రి వివరించారు. అలాగే 15 కోట్లతో 5 విద్యుత్ సబ్ స్టేషన్లు మంజూరు కావడం జరిగిందన్నారు. 2014-19 కాలంతో 13,616 మంది ఎన్టీఆర్ హౌసింగ్ స్కీం కింద ఇల్లు నిర్మించుకోవడం జరిగిందని, వారికి రావాల్సిన బిల్లులు త్వరలో చేలించేలా వెరిఫికేషన్ జ ం ం గ ం ం చ ం ం న్న ద ం ని, లబ్దిదారులందరికి త్వరలో బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ కొండపిలో ఇది మంచి ప్రభుత్వంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని, 20 తేదీ నుండి ఇంటింటికి వెళ్లి ఇది మంచి ప్రభుత్వం అంటే ఏమిటి, వంద రోజుల్లో ప్రభుత్వం చేసిన కార్యక్రమాలను వివరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జెడి శ్రీనివాస రావు పొలం బడి కార్యక్రమం వివరాలను, ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఆర్డిఒ సుబ్బారెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి ఉషారాణి, తహసిల్దార్ మురళి, కొండపి నియోజకవర్గ అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## వెంకటరామిరెడ్డికి ఉగ్ర ఘన నివాళి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని నాగులవరం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కేసరి వెంకటరామిరెడ్డి మంగళవారం మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న కనిగిరి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి బుధవారం వెంకటరామిరెడ్డి భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. సందర్భంగా ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ వెంకటరామిరెడ్డి మరణం తెలుగుదేశం పార్టీకి లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో కనిగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ పారిశ్రామికవేత్త శ్యామల కాశిరెడ్డి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి దొడ్డ వెంకట సుబ్బారెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకట రెడ్డి, కనిగిరి నియోజకవర్గ రైతు అధ్యక్షుడు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి, ముక్కు పెద్దిరెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు మాజీకో ఆప్షన్ సభ్యులు షేక్ షరీఫ్, కొండు విజయభాస్కర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు నివాళులర్పించారు.

# వైసీపీ భూ బకాసురుడు నుండి ప్రజలకు విముక్తి కలిగిస్తా

## ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: గత ప్రభుత్వంలో బాపట్ల నియోజకవర్గంలో వైసిపి నాయకుల భూదందాలకు బలైన ప్రజలకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు బాపట్ల నియోజకవర్గ శాసనసభ సభ్యుడు వేగేశన నరేంద్ర వర్మ.ప్రజాస్వామ్యంలో ప్రజా సమస్యలు తీర్చే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు బాపట్ల పట్టణం, బాపట్ల, కర్లపాలెం, పిట్టలవానిపాలెం మండల పరిధిలోని నాలుగు రోజులు జరిగే ప్రజా దర్బార్ వేదికగా తీసుకొని ప్రజలకు మేలు జరిగేలా వారి సమస్యలను అర్జీ ద్వారా స్వీకరించి ఆ క్షణమే వారి సమస్యకు పరిష్కారం చూపుతున్నామని అన్నారు ఎమ్మెల్యే నరేంద్ర వర్మ. ఎన్నో సమస్యల మీద ప్రజలు కార్యాలయానికి వస్తున్నారని ఉద్యోగాల కోసం, వ్యక్తిగత సమస్యలు, ప్రధానంగా వైసిపి ప్రభుత్వం హయాంలో జడ్పిటిసి పిన్ని బోయిన ఎస్తేరు రాణి భర్త సుందర్ సింగ్ బాపట్ల మండలం ముత్తయ్య పాలెం పరిధిలో పొలాలను బయాన ఇచ్చి అనధికార లేఅవుట్ వేసి విక్రయిదారులకు ఇచ్చినట్టు ల్యాండ్ కన్వర్షన్ కూడా పూర్తిగా కాకుండా నివాస స్థలాలుగా అమ్మినట్లు. స్థలాలు కొన్న యజమానులు ఆ ప్రదేశానికి వెళ్లి చూడగా వారి దిమ్మలను పీకేసి యధావిధిగా కులాలు చేసుకుంటున్నారని అది ఏమీ అనగా మాకు ఆ సుందర్ సింగ్



పొలం డబ్బులు పూర్తిగా కట్టలేదని మా పొలాలు మేము స్వాధీనం చేసుకున్నామని చెప్పగా బాధితులు అంత వచ్చి ప్రజాదర్బార్ లో ఎమ్మెల్యే నరేంద్ర వర్మకు అర్జీలు సమర్పించారు. దీనిపై ఎమ్మెల్యే స్పందించి రిజిస్టర్ ఆఫీస్ రెవెన్యూ ఆఫీస్ లకు, గ్రామపంచాయతీ కార్యాలయా కార్యదర్శి కి నవగ్ర విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని ఆదేశాలు ఇచ్చామని విచారణ పూర్తయిన అనంతరం సుందర్ సింగ్ పై కేసు నమోదు చేసి వారి డబ్బులకు న్యాయం జరిగేలా చూస్తామని. కొన్న వారందరూ కూడా వారి మెడలో ఉన్న బంగారాన్ని తాకట్టు పెట్టి డబ్బులు తెచ్చి కొన్నామని. బంగారం కంటే భూమి విలువైందని నమ్మి ఇలా మోసపోయామని ఎమ్మెల్యే దగ్గర ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా ఎవరైతే నివాస స్థలాలు కొనుగోలు చేయాలనుకుంటున్నారో వారందరూ డిటిసిపి అప్రూవల్ అయినా స్థలాలనే కొనాలని చెప్పారు. నష్టపోయిన వారికి చట్టపరమైన న్యాయం జరిగేలా మోసానికి పాల్పడిన సుందర్ సింగ్ లాంటి వ్యక్తులను వదిలిపెట్టేది లేదని చట్టం తన పని తాను చేసుకు పోతుందని తెలియజేశారు. ఉద్యోగాలు కావాలని, ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న అధికారులు అధికారులు మాకు పనులు చెయ్యట్లేదని, ఆఫీసులకు చేసిన మరమ్మత్తుల పనులు కాంట్రాక్టు బిల్లులు ఏమి కూడా ఇవ్వలేదని, అలాంటి సమస్యలు మా దృష్టికి వచ్చిన వాటిని పరిష్కరించామని అలాగే మురుగు కాలవలు మంచినీరు కాలువలు గుర్రపు డెక్క తో నిండి ఉన్న వాటిని రైతుల ద్వారా అందిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించామని ఎక్కువగా నిరుద్యోగ సమస్య నియోజకవర్గంలో ఉందని దానిపై దృష్టి సారించి కొంతమందికి ఉద్యోగ కల్పన చూపించి ముందుకు వెళ్తున్నామని ట్రాన్స్ఫర్లు జరుగుతున్న కారణంగా కొంత ఆలస్యమైందని తెలిపారు. వాటన్నిటినీ అధిగమించి బాపట్లలో అభివృద్ధి అనే పక్షి ఎగరటానికి రెక్కలు కట్టుకొని సిద్ధంగా ఉందని చంద్రబాబు నాయుడు పని విషయంలో కోపగ్రస్తులై ఉన్నారని తెలుగుదేశం పార్టీ మద్దతుతో నేను కూడా పదిమందికి సాయం చేయాలనే ఆలోచనతో ముందుకు వెళ్తూ నా వంతుగా కృషి చేస్తున్నానని తెలిపారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గొల్లపల్లి శ్రీనివాసరావు, మండల అధ్యక్షు లు ముక్కామల శివ, తాత జయప్రకాష్, జనసేన సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ పాల్గొన్నారు.

# డెల్టా రైలుకు వేమూరు స్టేషన్లో స్టాప్ ఇవ్వాలి

వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: సికింద్రాబాద్ నుంచి రేపల్లె వచ్చే డెల్టా ఎక్స్‌ప్రెస్ రైలు వేమూరు స్టేషన్లో ఆగేవిధంగా చర్యలు తీసుకోవాలని బాపట్ల పార్లమెంటు సభ్యులు తేనేటి కృష్ణ ప్రసాద్ కు వినతి పత్రం అందించారు. డెల్టాఎక్స్‌ప్రెస్ రైలు గతంలో వేమూ రు లో నిలుపుదల చేసేవారని అయితే గత కొన్నాళ్ల నుంచి వేమూ రు లో రైలు నిలుపుదల చేయకుండా కేవలం తెనాలి చిన రావూరు,భట్టిప్రోలు మాత్రమే స్టాఫ్ లుగా ఇవ్వడం జరిగిందన్నారు. దీనిపై అనే కమారులు రైల్వే ఉన్నతాధికారులకు విన్నవించుకున్న ఫలితం లేకుండా పోయిందని,ఈ ప్రాంత ప్రజల అవసరాలు దృష్టిలో ఉంచుకుని నియోజకవర్గ కేంద్రమైన వేమూరులో డెల్టా ఎక్స్‌ప్రెస్ రైలు ఆగే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు విన్నవించారు, అదేవిధంగా బూతుమల్లి రైల్వే గేటు వద్ద ఎక్కువ సమయం గేటు వేసి వాహనాలు రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తున్నారని,రైలు తెనాలి లో బయలుదేరిన తర్వాత గేటు వేసి వేమూరు వెళ్లే వరకు గేటు ఉంచటం వల్ల ఆయా ప్రాంత గ్రామ ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారనితెలిపారు.రైల్వే గేటు వద్ద కాపలా దారుకు ఫోన్ సౌకర్యం కల్పించి గేటు ఎక్కువ సమయం వేసి ఉంచే విధానం నుంచి విముక్తి



కలిగించాలని బూతుమల్లి గ్రామానికి చెందిన పలువురు విన్నవించుకున్నారు. దీనిపై స్పందించిన ఎంపీ కృష్ణ ప్రసాద్ రైల్వే ఉన్నతాధికారులతో మాట్లాడి డెల్టా ఎక్స్‌ప్రెస్ నిలుపుదల చేసే విధంగా,బూతుమల్లి రైల్వే గేటు విషయంపై కూడా అధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటాననితెలిపారు.అదేవిధంగా విజయవాడ నుంచి బాపట్ల వరకు నాలుగో లైన్ ఏర్పాటు గురించి రైల్వే చైర్మన్ తో చర్చించినట్లు ఎంపీ కృష్ణ ప్రసాద్ ఈ సందర్భంగా విలేకరులకు తెలియజేశారు.

# బోగస్ సదరం సర్టిఫికెట్ పై చర్యలు తీసుకోండి: జేసీ

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్ ని కలిసి జాతీయ దివ్యాంగుల ఆర్థిక అభివృద్ధి సంస్థ (ఎన్. హెచ్. ఎఫ్. డి. సి) రుణాలలో ప్రకాశం, బాపట్ల జిల్లాల దివ్యాంగుల కార్పొరేషన్ అసిస్టెంట్ డైరెక్టర్/ జిల్లా మేనేజర్ జి. అర్చన పలు అవకతవకలకు పాల్పడ్డారని ఆధారాలతో నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్ కాలేషా ఫిర్యాదు చేయడం జరిగింది.బాపట్ల జిల్లాలో అర్హులైన దివ్యాంగుల కోసం కేంద్ర ప్రభుత్వం జాతీయ దివ్యాంగుల ఆర్థిక అభివృద్ధి సంస్థ (ఎన్. హెచ్. ఎఫ్. డి. సి) ద్వారా రుణాలను ఆంధ్రప్రదేశ్ దివ్యాంగుల కార్పొరేషన్ వారి ఆధ్వర్యంలో అందజేయడం జరుగుతుంది. నడవలేని, కనపడని, వినపడని దివ్యాంగుల జీవనోపాధి నిమిత్తం జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జిల్లాలో ఎంపిక కమిటీని ఏర్పాటు చేసి లబ్ధిదారుల జాబితా తయారు చేసి నిధుల మంజూరు నిమిత్తం సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ విజయవాడ వారికి పంపిస్తారు. అయితే 2023-24 సంవత్సరాలకు గాను 2023 మార్చిలో జిల్లా జాయింట్ కలెక్టర్ వారి అధ్యక్షతన 8 శాఖల ఉన్నత అధికారులతో కూడిన ఎంపిక కమిటీ ద్వారా 20 మంది లబ్ధిదారులను ఎంపిక చేశారు. ఇందులో ఆరాజ్యుల. ధనంజయరావు అను దివ్యాంగుడు భోగస్ సదరం సర్టిఫికెట్ ఐ.డి. నెంబర్ 08112220010101028 తో రుణమంజూరుకు దరఖాస్తు



చేయగా ఇంటర్వ్యూ సమయంలో ఎంపిక కమిటీ గుర్తించి తిరస్కరించింది. మరొక సదరం సర్టిఫికెట్ ఐ.డి నెంబర్ 08220010101000032. తో వేరొక సదరం సర్టిఫికెట్ ను ధనుంజయరావు సంపాది ంచుకొని ఏ.డి కి అందజేశారు. సదరం సర్టిఫికెట్ యొక్క వాస్తవికతను నిర్ధారించలేదు. అయినప్పటికిని జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ వారు ప్రలోభాలకు లోనై ఇంటర్వ్యూ కమిటీ నిరాకరించినప్పటికిని ఆరాధ్యుల. ధనంజయరావు పేరును సెలక్షన్ కమిటీలో పొందుపరిచి జిల్లా జాయింట్ కలెక్టర్ వారిని మేనేజింగ్ డైరెక్టర్ ని తప్పు దోవ పట్టించి నిధులు తెప్పించారు. కావున సదరు అవినీతి అధికారి జి. అర్చన ని విచారణ చేసి శాఖాపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లాలోని దివ్యాంగులు కోరుతున్నారు. దీనితోపాటు ఆరాధ్యుల ధనుంజయ్‌రావుకు సంబంధించిన పాత, కొత్త సదరం సర్టిఫికెట్లను కూడా దీనితోపాటు జతపరచటం జరిగిందని తెలపటం జరిగింది.

# రాష్ట్ర పునర్నిర్మాణానికి సీఎం చంద్రబాబు కృషి

వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి రాష్ట్ర పునర్నిర్మాణానికి కృషి చూస్తున్నారని అందుకనే ఇది మంచి ప్రభుత్వం అని బాపట్ల పార్లమెంటు సభ్యుడు తెన్నేటి కృష్ణప్రసాద్ పేర్కొన్నారు.ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని పోతుమర్రు గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.గ్రామ సర్పంచ్ కూచిపూడి మైన అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ అప్పుల ఊబిలో కూరుకుపోయిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయాలన్న సదుద్దేశంతో తామందర్నీ కలుపుకొని వెళ్లి కేంద్ర ప్రభుత్వం వద్ద నిధులు మంజూరుకు చంద్రబాబు నాయుడు కృషి చేశారన్నారు.అందుకనే ఇది మంచి ప్రభుత్వం అని అభివర్ణించారు. అనుభవం ఉన్న ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు నిరంతరం రాష్ట్ర అభివృద్ధి కోసం శ్రమిస్తున్నారన్న ఇటువంటి ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు, స్థానిక శాసనసభ్యులు ఆనందబాబు మాట్లాడుతూ గత వైసిపి పాలనలో రాష్ట్రం అన్ని విధాల నష్టపోయిందన్నారు, అటువంటి పరిస్థితుల నుంచి గట్టెక్కించి రాష్ట్రాన్ని అభివృద్ధి పరిచే దిశగా చంద్రబాబు నాయుడు పాలన చేస్తున్నారని గుర్తు చేశారు.ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే దిశగా ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు.



గత పాలనకు ఈరోజు జరుగుతున్న చంద్రబాబు నాయుడు పాలనకు వ్యత్యాసం గుర్తుంచుకోవాలని, అదేవిధంగా గత ప్రభుత్వంలో పని చేసిన నాయకులకు ఇప్పుడు పని చేస్తున్న నాయకులకు వ్యత్యాసం చేసుకోవాలని తెలియజేశారు.అన్ని వర్గాల సంక్షేమం రాష్ట్ర అభివృద్ధికి పనిచేస్తున్న ఇటువంటి మంచి ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలనికోరారు.ఇంటింటికి తిరిగి ఇది మంచి ప్రభుత్వం బ్రోచర్లను అంటించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి వై పిచ్చిరెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ జొన్నలగడ్డ విజయబాబు, వేమూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త వూసా రాజేష్,తహసిల్దారు ప్రమీల,ఇన్చార్జ్ ఎంపీడీవో అనురాధ,పార్టీ నాయకులు కూచిపూడి రవి,జి రవి,కూచిపూడి ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

# మాది చేతల ప్రభుత్వం

- సంక్షేమం అభివృద్ధి ధ్యేయం
- దుబగుంటలో ఇది మంచి ప్రభుత్వం కరపత్రాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

పామూరు, మేజర్‌న్యూస్: మాది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వం అని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని దూబగుంట గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు దయండే శివశంకర్ తో కలిసి ఇంటింటికి తిరిగి సంబంధిత కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర మాట్లాడుతూ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఎన్డీఏ ప్రభుత్వం సంక్షేమంలోనూ ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసిందన్నారు. 2047 విజన్ తో సీఎం నారా చంద్రబాబు నాయుడు ప్రణాళికలు అమలు చేస్తున్నారని మంచి ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని కోరారు. ఈ



కార్యక్రమంలో టిడిపి పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, దూబగుంట టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు దయండే శివశంకర్, తహసిల్దార్ బివి. రమణారావు, బొల్లా నరసింహారావు,యారవ శ్రీనివాసులు, పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్), అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి,సయ్యద్ అమీర్ బాబు,గుంటుపల్లి శ్రీనివాసులు,మార్నేని రామకృష్ణ,మద్దిశెట్టి రమాదేవి, పందిటి హరీష్,యిర్రి కోటిరెడ్డి, బైరెడ్డి జయరామిరెడ్డి, కొండిశెట్టి రమణయ్య,యలమందల రహీముల్ల, షేక్. ఖాజా రంతుల్లా, దయుండే తిరుపతయ్య, జాజం నాగేశ్వరరావు, పోతురాజు వెంకటరావు, డివి. మనోహర్, నల్లబోతుల వెంకటేశ్వర్లు,యారవ ప్రసాద్ రెడ్డి,మోరుబోయిన హుస్సేన్ రావ్ యాదవ్, కందుల శ్రీనివాసులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాచర్ల కుటుంబీకులచే రూ 5 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం ఐలవరం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాచర్ల నాగరాజు గారి అన్న, వదినలు రూ5 లక్షలు సీఎం రిలీఫ్ ఫండ్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు అందించారు. మాచర్ల నాగరాజు సోదరుడైన మాచర్ల శివభాస్కర్-మాచర్ల సునీత దంపతులు వరద బాధితుల సహాయార్థం 5 లక్షలు రూపాయల చెక్కును వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు ఆదేశాలతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాచర్ల నాగరాజు, జం పాల మురళి,అత్తలూరి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాసుపత్రి అభివృద్ధికి రూ.1.25 లక్షలు విరాళం



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కోసం కనిగిరి పట్టణ టీడీపీ నాయకులు 1.25 లక్షల రూపాయలు విరాళాన్ని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి బుధవారం అందజేశారు. పట్టణ టీడీపి అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులురెడ్డి రూ.15 వేలు, పట్టణ యువత అధ్యక్షులు షేక్ ఫిరోజ్ రూ.15 వేలు, పార్లమెంట్ అధికార ప్రతినిధి తమ్మనేని వెంకటరెడ్డి రూ.10 వేలు, నీలిశెట్టి అంజయ్య రూ.10వేలు, ముత్తుముల రమణారెడ్డి రూ.10 వేలు, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ ఐవి నారాయణ రూ.10వేలు, బీసి నాయకులు చింతలపూడి తిరూపాలు రూ.5 వేలు, టౌన్ మైనారిటీ అధ్యక్షుడు షేక్ అహ్మద్ రూ.10 వేలు, భోగసముద్రం రామసుబ్బారెడ్డి రూ.10 వేలు, సూరసాని హజరత్ రెడ్డి రూ.5 వేలు, బత్తుల బాలయ్య (డీలర్) రూ.5 వేలు,నాగార్జున (పాతూరు) రూ.10 వేలు, బేరి అంజిరెడ్డి రూ.10 వేలు వంతున విరాళాలు అందజేశారు. ప్రభుత్వాసుపత్రి అభివృద్ధిలో భాగస్వామ్యులైన టీడీపి శ్రేణులను ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి అభినందించారు.

## ఎమ్మెల్యేకు పలువురు దాతలు విరాళాలు అందజేత



కందుకూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గానికి చెందిన పలువురు దాతలు ఎమ్మెల్యేకు రూ.1,05,232లు విరా ళాలు బుధవారం అందజేశారు. కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పిలుపుతో విజయవాడ వరద బాధితులకు తమవంతుగా పలువురు దాతలు ముందుకు వచ్చి వారి దాతృత్వాన్ని చాటుకున్నారు. లింగసముద్రం మండలం యర్రారెడ్డిపాలెం గ్రామ టిడిపి నాయకుడు రాజవరపు మాలకొండయ్య రూ.25,116లు, అదే గ్రామానికి చెందిన టిడిపి నేత దేవకి సుబ్రహ్మణ్యం రూ.10వేలు, పెదపవని గ్రామానికి చెందిన షేక్ రఫీ రూ.10వేలు, షేక్ కరీముల్లా రూ.10వేలు, సయ్యద్ మాబు రూ.10వేలు, షేక్ హమద్ రూ.10వేలు, సయ్యద్ నాయబ్ రూ.10వేలు, అలాగే కందుకూరు పట్టణం కోటారెడ్డి నగర్‌కు చెందిన ద్రోణాదుల వెంకటేశ్వర్లు రూ.10వేలు విరాళాన్ని వరద బాధితుల కోసం ఎమ్మెల్యేకు అందిం చారు. ద్రోణాదుల వెంకటేశ్వర్లు అన్న క్యాంటీన్ కోసం 10,116 రూపాయలను అందజేశారు. దాతలకు ఎమ్మెల్యే అభినందించారు.

# సమస్యల్లేని గ్రామాలే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి**

అర్ధవీడు, మేజర్‌న్యూస్: వైసీపీ పాలకులు ఐదేళ్ల పాటు గ్రామాల అభివృద్ధిని గాలికి వదిలేశారని, చంద్రన్న కూటమి ప్రభుత్వం వచ్చే ఐదేళ్లు గ్రామాల్లో ఏమేం అభివృద్ధి పనులు కావాలో తెలుసుకుని తీర్మానం చేసేలా గ్రామ సభలకు శ్రీకారం చుట్టిందని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా అర్ధవీడు మండలం, యాచవరం గ్రామంలో బుధవారం నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమంలో పాల్గొన్న గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డికి గ్రామ ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు మేళాతాళాలతో ఘణ స్వాగతం పలికారు. గ్రామంలో ఏర్పాటు చేయనున్న గోకులం షెడ్డు భూమి పూజా చేసిన అనంతరం ప్రజావేదిక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి



హామీ పథకం గ్రామాలకు కల్పతరువు లాంటిదని, గ్రామ పంచాయతీల నిధులను మళ్ళించి జగన్ రెడ్డి గ్రామాలను నాశనం చేశాడన్నారు. సమస్యల్లేని గ్రామాలే లక్ష్యంగా ఎన్డీయే ప్రభుత్వం అడుగులు వేస్తుందని గ్రామాలను అభివృద్ధి చేయటమే ఎన్డీయే లక్ష్యమన్నారు. అనంతరం ప్రజలు ఇచ్చిన అర్జీలను పరిశీలించి వాటిని పరిష్కారం చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేసి వంద రోజుల్లో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను సంక్షేమ పథకాలను గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కారుమంచి పీరయ్య, ఎంపీడీఓ జగదీశ్, ఏమ్మార్వో విజయ్ కుమార్, జడ్పీటీసీ సభ్యురాలు చెన్ను విజయ, మండల పార్టీ అధ్యక్షులు బండ్లమూడి ఆంజనేయులు, బోయపాటి వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు పాండురంగారెడ్డి, మార్నెని శ్రీనివాసులు, చేకూరి రమణారావు, మోరిమి శెట్టి రామకృష్ణ, గంజి పెద్ద వెంకటేశ్వర్లు, శివరామ య్య, సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వాలిచర్ల గ్రామం పంచాయితీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మల్లెల వెంకటసుబ్బారెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు మల్లెల వెంకటరెడ్డి మనవడు తిండి రాజారెడ్డి సొంత నిధులతో ఆర్ఓ వాటర్ ప్లాంట్‌ను కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన కనిగిరికి మరో కనిగిరి అయిన వాలిచర్ల గ్రామంలో మండలంలోనే తొలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫ్లోరిన్ వ్యాధితో ఇబ్బందులకు గురి అవుతున్న ప్రజలకు సురక్షిత మంచినీటిని అందించడం చాలా గొప్ప ఆలోచనని ఇలాంటి బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన క్రీస్తుశేషులు మల్లెల వెంకట సుబ్బారెడ్డి వారసులకు ఈ గ్రామస్తులు రుణపడి ఉండాలని అన్నారు. ముందుగా వాలిచర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మల్లెల



వెంకట సుబ్బారెడ్డి జ్ఞాపకార్థం విద్యార్థిని విద్యా ర్థులకు వాటర్ బాటిల్ ఎమ్మెల్యే ఉగ్ర నరసిం హారెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు పాఠశాల ల్లోని విద్యార్థులకు అవసరమగు టాయి లెట్స్, పాఠ శాల చుట్టూ ప్రహరీ గోడ, తరగతి గదులు వంటశాల భోజనశాల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు. ఈ సమస్యలన్నిటిని ప్రభుత్వం దృష్టికి తీసు కుపోయి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుం టామని హామీ ఇచ్చారు. అనంతరం పాఠశాల ప్రాం గణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సానికొ మ్ము తిరుపతిరెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ గాయం తిరుప తిరెడ్డి, రఘునాథ కాశిరెడ్డి, దొడ్డి చింతల సర్పంచ్ సానికొమ్ము బ్రహ్మారెడ్డి, గాయం రామిరెడ్డి, ముప్వా రంగ సాయి యాదవ్, చీకటి వెంకటసు బ్బయ్య, కత్తి తిరుపాలు, కుందురు నారాయణరెడ్డి, గంగిరెడ్డి రమేష్ రెడ్డి, ఎంపీ టీసీ ఉడుముల సుబ్బారెడ్డి, రాజారామిరెడ్డి, కూరాకు బాలనారాయణ, పెంచికల రామకృష్ణ, కత్తి కిషోర్, విద్య కమిటీ చైర్మన్ కాసిం వలి, ఎంఈఓ 2 రమణయ్య, ఉపాధ్యాయులు గవదకట్ల చినమాల కొండయ్య, కందుల వెంకట సుబ్బారెడ్డి, బుసి రామకోటిరెడ్డి, తదితర తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## తప్పుడు ఆరోపణలు తగదు

- గోపుర నిర్మాణాల కోసం వసూలు చేసిన ప్రతి పైసాకి లెక్క ఉంది
- మీడియాతో చెన్నకేశవ స్వామి ఆలయం మాజీ చైర్మన్ పెనుగొండ

మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి వారి నాలుగు గోపురాలు, రంగనాయక మండపం, ఆంజనేయ స్వామి ఆలయం, భేరి మండప నిర్మాణాల కోసం భక్తుల వద్ద నుండి సేకరించిన ప్రతి పైసా కు లెక్క ఉందని, రసీదులు ఉన్నాయని శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ పెనుగొండ కేశవరావు స్పష్టం చేశారు. బుధవారం ఆయన పలువురు కమిటీ మాజీ ప్రతినిధులతో కలిసి ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పెనుగొండ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి ఆశీస్సులతో తాము ఆలయ కమిటీ బాధ్యతలు చేపట్టి నాలుగు గోపురాలు, ఇతర నిర్మాణాల కోసం సంకల్పం తీసుకున్నామన్నారు. ఇందుకు గాను దాదాపు 11 కోట్ల రూపాయల అంచనాలు వేసి దాతల వద్ద నుండి విరాళాలు సేకరించే పని ప్రారంభించామన్నారు. 8 కోట్లకు పైగా దాతల ద్వారా, రెండు కోట్ల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. కోటి రూపాయలు కి పైగా ఇంకా అవసరం ఉందని వివరి ంచారు. ఇప్పటి వరకు దాతలు ఇచ్చినది, ప్రభుత్వం నుండి వచ్చినది మొత్తం 8,25,99,028 రూపాయలు కాగా,8,28,990 వేల రూపా యలు ఖర్చు చేసినట్లు తెలిపారు. హామీలు ఇచ్చిన భక్తుల నుంచి ఇంకా డబ్బులు వసూలు చేయాల్సి ఉంది అని అన్నారు. ప్రతి పైసా కి లెక్క ఉంది, రసీదులు ఉన్నాయని, దాతలకు అనుమానం ఉంటే మా వద్దకు వచ్చి నివృత్తి చేసుకోవాలి అని కోరారు. ఒకరిద్దరు లెక్కల విషయంలో తప్పుడు ఆరోపణలు చేయడం వితచారకరం అని కేశవరావు ఆవేదన వ్యక్తం చేశారు. విలేకరుల సమావేశంలో గోపాలుని హరిహర రావు, సూరె సురేంద్ర, పిన్నిక చక్రపాణి, సుబ్రహ్మణ్యం, రమేష్, ప్రసాద్‌లు పాల్గొన్నారు.




# ఉపాధి పనుల్లో అవినీతి అక్రమాలు

- సి.ఎస్.పురం పంచాయతీలో సుమారు 90లక్షల అవినీతి
- పంచాయతీ తీర్మానం లేకుండా పనులు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఉపాధి హామీ పథకం కింద 2023-24 సంవత్సరానికి సంభందించి మండలంలోని ఇటీవల సామాజిక తనిఖీ బృందాలు సర్వే నిర్వహించి ఆయా పంచాయతీల పరిధిలో గ్రామసభలు నిర్వహించి ప్రజాప్రతినిధులకు గ్రామస్థులకు వివరిస్తున్నారు. అందులో భాగంగా బుధవారం మండల కేంద్రమైన సి.ఎస్.పురం పంచాయతీ పరిధిలో గ్రామసభ స్థానిక సర్పంచ్ శ్రీరాం పద్మావతి అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా ముందుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్ 2047 డాక్యుమెంటరీ చదివి వినిపించారు. అనంతరం సామాజిక తనిఖీ బృందాలు చేపట్టిన సర్వే వివరాలు చదువుతుండగా సుమారు 90లక్షల రూపాయలకు పైగా అవినీతి అక్రమాలు జరిగినట్లు నివేదిక అందించారు. వీటిలో బోగస్ మస్టర్లు వేసుకుని ఉపాధి అధికారులు సిబ్బంది ఇష్టారాజ్యంగా అవినీతికి పాల్పడినట్లు అదేవిధంగా గ్రామంలో లేకుండా వలసదారుల పేరుతో మస్టరు వేసుకుని చెరోసగం పంచుకున్నట్లు పలువురు తెలిపారని అంతేకాకుండా కూలీలకు ఎక్కువ వేతనం వేపిస్తామని 100 రూపాయల నుండి 200 రూపాయల వరకు వసూలు



చేసినట్లు సామాజిక తనిఖీ బృందాలు వివరించారు. ఇదిలా ఉండగా సిఎస్ పురం చెరువులో పనిచేయకుండా సుమారు 40లక్షలకు పైగా బిల్లులు చెల్లించినట్లు దర్శితిమ్మక్కపల్లి గ్రామంలో కుంటలకు దిక్కుల పేరుతో సుమారు 20లక్షలు ముండ్లపాడు గ్రామంలో చెరువు కుంటల పేరుతో సుమారు 30లక్షలకు పైగా పనిచేయకుండా బిల్లులు చెల్లించి నట్లు గుర్తించామని వివరించారు. ఈసందర్భంగా మండల టిడిపి ఎంపిటిసి బొమ్మనబోయిన వెంగయ్య, సర్పంచ్ శ్రీరాంపద్మావతి మాట్లాడుతూ ఉపాధి పనుల్లో అవినీతిని నిర్మొహమాటంగా రికవరీ చేయా లని ఎవరి ప్రలోభాలకు లొంగకుండా నిష్పక్షపాతంగా అవినీతి అక్రమాలకు పాల్పడిన ఉపాధి అధికారులు సిబ్బంది క్షేత్రసహాయకులపై తగిన చర్యలు తీసుకునే విధంగా ఉన్నతాధికారులకు నివేదిక అందించాలని ప్రస్తుతం మండలంలో అధికారపార్టీకి చెందిన క్షేత్రసహాయకులను నియమించామని అవినీతికి పాల్పకుండా భయంగా భాద్యతతో పనిచేసేలా గత ఉపాధి సిబ్బం దిచే రికవరీ చేయించాలని తెలిపారు. ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు అడిగిన వివరణకు ఎపిఓ వాక్యవతి గ్రామ సభ నుండి వెళ్లిపోవడం గమ నార్హం. ఈ సమావేశం లో సర్పంచ్ శ్రీరాంప ద్మావతి, ఎస్ఆర్పీ టి.వెంకటేశ్వరరావు, ఎంపిటిసి, మం డల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య, ప్రధా నకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, ఉపసర్పంచ్ పి.నరసయ్య, నాయకులు బొబ్బూరి రమేష్, హేమసుందరం, బత్తుల వెంకటాద్రి, ఆర్.వెంకటే శ్వర్లు, ఆర్.వి.జె.లక్ష్మీదేవి, పంచాయతీ కార్యదర్శి యస్.రాంప్రసాద్, సచివాలయాల సిబ్బంది, గ్రామస్థులు, సామాజిక తనిఖీ బృందాలు పాల్గొన్నారు.

## నియోజకవర్గస్థాయిలో సూరేపల్లి- పెసర్లంక విద్యార్థులు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో వేమూరు నియోజకవర్గస్థాయిలో ఎదెట్లిక్స్ పోటీలలో సూరేపల్లి,పెసర్లంక విద్యార్థులు ముందంజలో ఉన్నారు. బుధవారం వేమూరు నియోజకవర్గ య డ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన పోటీలలో భట్టిప్రోలు మండలం సూరేపల్లి విద్యార్థులు అండర్ 14 విభాగంలో వి చైతన్య ప్రధమ,డిస్క్ త్రోలో మీ చైతన్య ప్రధమ,ఎం అభిరామ్ ద్వితీయ,లాంగ్ జంప్ తృతీయ స్థానం ఎం అభిరామ్ అండర్ 17 విభాగంలో 400 మీ,200 మీ రెండింటిలో ద్వితీయ స్థానం కే ప్రవళిక,షార్ట్ పుట్ వి ప్రియాంక ప్రధమ,బి గీతికాశ్రీ తృతీయ,100 మీటర్ రన్నింగ్ ప్రథమ స్థానం జె నితీష్,800 మీటర్లు కే ప్రవళిక ద్వితీయస్థానం,లాంగ్ జంప్ జె నితీష్ ప్రథమ స్థానం,బి గీతిక శ్రీ తృతీయ,400 రన్నింగ్ కే ప్రవళిక తృతీయ స్థానం సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు కే శ్రీనివాసశర్మ తెలిపారు. పెసర్లంక పాఠశాలకు చెందిన ఎన్ సంతోష్ షాట్ పుట్ లో ప్రధమ,డిస్క్ త్రో లో కే నిహారిక ప్రథమ స్థానం,100 200,400 మీటర్ల పరుగు పందెంలో పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానం సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు మహబూబ్ భాష, పీఈటి దాసరి వెంకటప్రసాద్‌లు తెలిపారు.

## పొలం పిలుస్తుంది కార్యక్రమం



కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు మండల పరిధిలోని చిలుమూరు ఈపూరు గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని కొల్లూరు మండల వ్యవసాయ శాఖ అధికారి ఆర్ వెంకటేశ్వరరావు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిలుమూరు గ్రామంలో 170 మంది రైతులకు పకృతి వ్యవసాయ పద్ధతిలో వ్యవసాయం చేస్తున్నారన్నారు.

## సేవా పక్వా డ్‌లో బీజేపీ నాయకులు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణ బీజేపీ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకులు ఆచార్య దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపు, రాష్ట్ర అధ్యక్షులు పురంధేశ్వరి, జిల్లా అధ్యక్షులు పివి శివారెడ్డి పిలుపు మేరకు గిద్దలూరు పట్టణంలో రాచర్ల రోడ్ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శుభ్రత కార్య క్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, రాష్ట్ర కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పిడతల రమేష్ రెడ్డి, జిల్లా ఓబిసి ప్రధాన కార్యదర్శి బాదుల్లా, నియోజక వర్గ ఏస్‌సి మోర్చ ఇంఛార్జి బండారి జయ ప్రసాద్, పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వర రావు, యువ నాయకులు కె.కృష్ణ, సీనియర్ నాయకులు మారుతి ప్రసాద్, సీనియర్ నాయకులు శివపురం రవి కుమార్ పాల్గొనడం జరిగింది.

# ప్రజల శ్రేయస్సే కూటమి ప్రభుత్వ లక్ష్యం: నర్రా



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రమైన నిజాంపట్నం పంచాయితీ కార్యాలయంలో ఇది మన ప్రభుత్వం కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్యదర్శి ఆలూరి ప్రసాద్ అధ్యక్షన ముఖ్య అతిథిగా సుబ్బయ్య పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశ పెడుతూ చిత్తశుద్ధితో అమలు చేస్తుందన్నారు. ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవ డంలో ఈ వంద రోజుల పాలన అందుకు నిదర్శనం అన్నారు. ప్రభుత్వం ఏర్పడి 100 రోజులలో సాధించిన ప్రగతిని ప్రజలకు వివరించేందుకే ఇది మంచి ప్రభుత్వం ద్వారా ప్రజావేది కలను నిర్వహిస్తున్నామన్నారు. ఇచ్చిన మాట కు కట్టుబడి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డు ప్రతి హామీని నెరవేర్చడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం పంచాయతీలను నిర్వార్యం చేయడం జరిగిం దన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వం నుండి పంచాయితీలకు నిధులు మంజూరును పంచాయి తీలకే విడుదల చేసిందన్నారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ మండలాన్ని త్వరలో నెంబర్ వన్ మండలం గా అభివృద్ధి చేసే దిశగా అడుగులు వేస్తున్నా రని సుబ్బయ్య చెప్పారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ఇది మన ప్రభుత్వం స్టిక్కర్లను అతికించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కట్ట పోలేరమ్మ, టిడిపి నాయకులు జానీ, కేసన మోహన్రావు, ఆయా శాఖల సిబ్బంది, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి సన్నిధిలో జన్మదిన వేడుకలు చేసుకున్న వెన్నకోట సురేష్



బాపట్ల, మేజర్‌న్యూస్: అఖండ ఫౌండేషన్ సేవలను ప్రజలకు మరింత చేరువ కావాలని ఆ దేవదేవుని మన స్ఫూర్తిగా కోరుకున్నట్లు అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేశ్ అన్నారు. తన పుట్టిన రోజు సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు, మిత్రులతో కలిసి బుధవారం తిరు మలలో స్వామి వారిని దర్శించుకున్నారు. అలాగే బాపట్ల పట్టణంలో నక్క వీరారెడ్డి, జనసేన నాయకులు ఆధ్వర్య ంలో అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం సురేష్ మాట్లాడుతూ పుట్టిన రోజున తిరుమల వేంకటే శ్వర స్వామిని దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతమని పేర్కొన్నారు. తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. అఖండ ఫౌండేషన్ ద్వారా ఇప్పటికే అనేక సేవా కార్యక్రమాలు చేపట్టామని, వీటిని విస్తృతం చేస్తామని వెల్లడించారు. పట్టణంలో నా జన్మదినం పురస్కరించుకొని పలు ప్రాంతాల్లో జన్మదిన వేడుకలు నిర్వహించిన మిత్రులకు అభిమానులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.. రాష్ట్రంలో వరదల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని, వారికి సహకారం అందించడంతో తమ వంతు కృషి చేశామని చెప్పారు. ఆయన వెంట అఖండ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు జీవీఎల్ మోహన్ గౌడ్ , ప్రధాన కార్యదర్శి వంగపాటి శివ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీఓ ను సన్మానించిన తిరువీధుల



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల ఎంపీడీఓ గా బాధ్యతలు స్వీకరించిన ఎస్. బాబురావు ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువా, పుష్ప గుచ్చాలతో సన్మానించిన యానాది హక్కుల పోరాట సమితి అధ్యక్షులు టీడీపీ రాష్ట్ర నాయకులు అడ్వకేట్ తిరువీధుల శంకర్ ప్రసాద్. ఆయనతోపాటు టీడీపీ మహిళ నాయకురాలు దాసరి లక్ష్మి, ముత్యాల రామ కృష్ణ, పి.వెంకటేశ్వర్లు తో కలిసి మర్యాద పూర్వకంగా కలవటం జరిగింది. ఎంపీడీఓ బాపట్ల మండలంలో యానాదుల సమస్యల గురించి ముఖ్యంగా ఆధార్, రేషన్ కార్డ్, ఇల్లు, ఇళ్ల స్థలాలు, పాత ఇల్లు పాడైపోయి వర్షం కురవటం, రిక్షాలు, వలలు, టీవీఎస్ లాంటి లోన్స్ గతంలో టీడీపీ ప్రభుత్వంలో చంద్రబాబు గత హయాంలో ఇప్పించడం జరిగినది, మరల ఇప్పుడు కూడా ఎంపీ కృష్ణ ప్రసాద్, ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు, బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకట మురళి కృష్ణ కూడా యానాదుల అభివృద్ధి కొరకు కృషి చేస్తున్నారు. అని తెల్పి, మీరు కూడా మీవంతుగా యానాధులకు అభివృద్ధికి యానాది కాలనీలు పర్యటించి వారి అవసరాలను తెల్సుకోవాలని తిరువీధుల శంకర్ ప్రసాద్ కోరారు.ఎంపిడిఓ కూడా నావంతు ఈ బాపట్ల మండలంలోని యానాదుల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు శంకర్ ప్రసాద్ తెలిపారు.

## మహిళలు ఆర్థికంగా బలపడేందుకు డ్వాక్రా సంఘాలు



నగరం, మేజర్‌న్యూస్ : సమాజంలో మహిళలు ఉన్నత స్థితిలో వుండేందుకు డ్వాక్రా సంఘాలే కారణమని, ఆర్థిక స్థితిని పెంపొందించుకుంటూ తమ కుటుంబాల అభివృద్ధికి మార్గం ఏర్పడిందని జిల్లా డిఆర్‌డిఏ ఏరియా కోఆర్డినేటర్ రమాదేవి అన్నారు. బుధవారం మండల కేంద్రమైన నగరంలోని సిఫార్డు స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో గుంటూరు నెహ్రూ యువకేంద్రం వారి సహాయ సహకారంతో గత ఆరు నెలలుగా అందజేస్తున్న టైలరింగ్, హ్యాండీక్రాఫ్ట్‌లో శిక్షణ కార్యక్రమం ముగింపు సందర్భంగా ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. సమావేశానికి అధ్యక్షత వహించిన స్థానిక గ్రామ పంచాయితీ సర్పంచ్ ఇంకొల్లు రామకృష్ణ మాట్లాడుతూ ఆయా మండలాల్లో మహిళాభ్యుదయానికి సిఫార్డు సంస్థ చేస్తున్న సామాజిక అభివృద్ధిని కొనియాడుతూ, మహిళలకు అవసరమైన సహాయ సహకారాలు ఎప్పుడూ అందజేస్తామన్నారు. సంస్థ డైరెక్టర్ కొమరాబత్తిని రవిప్రదీప్ మాట్లాడుతూ తీరప్రాంతా ల్లోని 500 మందికి పైగా దళిత, బలహీన వర్గాల మహిళలకు కుట్టు శిక్షణ అందించామని, వీరి అభివృద్ధికి చేతివృత్తుల్లో ఇస్తున్న శిక్షణను కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ అడుసుమల్లి ప్రభాకరరావు, శిక్షణా ట్రైనర్ దేవకరుణ, ప్రోగ్రాం ఆర్గనైజర్ జాలాది దేవదానం, ఆర్థిక అధికారి నాగరాజు, కమ్యూనిటీ ఆర్గనైజర్లు బేతపూడి నాగేంద్రరావు, వీరాజు, టీచర్ సరిత తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ వ్యవస్థాపకులు ఆచార్య దీన్ దయాళ్ జయంతి వేడుకలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో గిద్దలూరు పట్టణ గవర్నమెంట్ హాస్పిటల్‌లో భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకులు ఆచార్య దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి స్టాఫ్, పేషంట్స్ మధ్యన కటింగ్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, రాష్ట్ర కిసాన్ మోర్చ కార్యవర్గ సభ్యులు పిడతల రమేష్ రెడ్డి, జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ షఫీ, జిల్లా ఓబిసి మోర్చ ప్రధాన కార్యదర్శి బాదుల్లా, నియోజక వర్గ ఎస్‌సీ మోర్చ ఇంఛార్జి బండారి జయ ప్రసాద్, పట్టణ జనరల్ సెక్రటరీ మునగ నూరి రామకృష్ణ, పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వర రావు, సీనియర్ నాయకులు మారుతి ప్రసాద్, జిల్లా ప్రచార కమిటీ కన్వీనర్ ఆర్.కాసులు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు మాజీ సైనికుల ఆర్థిక సాయం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: విజయవాడ వరద బాధితులకు కంభం మాజీ సైనికులు ఆర్థిక సహాయం అందించారు. గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ని కంభం మాజీ సైనికులు మర్యాదపూర్వకంగా కలిసి విజయవాడ వరద బాధితులకు తమ వంతు సహకారంగా రూ.1,30,000లు అక్షరాల లక్ష ముప్పై వేల రూపాయలు చెక్కు ద్వారా అందచేశారు. ఈ సందర్భంగా కంభం మాజీ సైనికులందరిని ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో కంభం మాజీ సైనికుల సంఘం నాయకులు ఎస్.వేణుగోపాల్, కెసిహెచ్ పుల్లయ్య, ఎన్.పోలయ్య, జి.అంకయ్య, జె.బాలకృష్ణ, కెఏ పాండు రంగయ్య, కె.చిన్నయ్య, జి.చెన్నకేశవులు, మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై సంతప్‌కుమార్‌ని కలిసిన టీడీపీ నాయకులు



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: స్థానిక పోలీస్ స్టేషన్లో నూతనంగా విధుల్లో చేరిన పుల్లలచెరువు యస్ఐ యల్.సంపత్ కుమార్‌ను మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు బుధవారం కలిసి అభినందనలు తెలిపారు. అనం తరం ఎస్సైని శాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు. అభినందనలు తెలిపిన వారిలో పుల్లలచెరువు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పయ్యావుల ప్రసాద్, మాజీ సర్పంచ్ వేముల కిష్టయ్య, ఉప్పల హనుమంత్, వీరాంజి, వెంకటేశ్వర్లు, యల్లయ్య, ఎస్సి పాలెం టీడీపీ నాయకులు చిరదల పోతయ్య, చిరదల రమేష్, చిరదల రవి, దొరడ్ల పేరయ్య తదితరులు ఉన్నారు.

## బాలికా విద్యాభివృద్ధికి విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు కృషి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: విశ్రాంతి తీసుకోవలసిన 64 సంవత్సరాల వయసులో పట్టు వదలని విక్రమార్కుడిలాపేద బాలికలు చదువుకునే సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు, కస్తూ ర్బా గాంధీ బాలికల విద్యాలయాలు జిల్లా వ్యాప్తంగా ఎటువంటి పారితోషకం ఆశించకుండా స్వచ్ఛందంగా జిల్లావ్యా ప్తంగా అన్ని కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయాలను సందర్శిస్తూ అక్కడ చదువుకుంటున్న బాలికలకు కెరీర్ గైడెన్స్ పై అవగాహన కల్పిస్తున్నారు. అంతేకాకుండా వారి తండ్రి పేరుమీద పబ్లిక్ పరీక్షలలో ఉత్తమ శ్రేణి విద్యా ర్థులను ప్రోత్సహించే విధంగా జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలతో విద్యార్థులను ఉత్సాహపరుస్తున్నారు.

## అర్హులైన లబ్ధిదారులందరికీ సంక్షేమ ఫలాలు

### చీరాల ఆర్డీవో సూర్యనారాయణ రెడ్డి



పంగులూరు, మేజర్‌న్యూస్: ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ, అర్హులైన లబ్ధిదారులందరకీ సంక్షేమ పథకాలనూ చేరువ చేయడం కోసమే "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారని చీరాల ఆర్డిఓ జి.సూర్య నారాయణ రెడ్డి అన్నారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని ముప్పవరం గ్రామంలో సచివాలయం వద్ద జరిగిన సభలో ఆయన ప్రసంగించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి ఈ కార్యక్రమం జరుగుతుందని, ఈ కార్యక్రమం ద్వారా అధికారులు, ప్రజల వద్దకు వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకొని, ఆ సమస్యలను పరిష్కరిస్తూ, ప్రభుత్వం అందజేసే సంక్షేమ పథకాలను గురించి ప్రజలకు వివరించాలని కోరారు. ప్రభుత్వం ప్రజల వద్దకు పరిపాలన తీసుకువచ్చేందుకు ఈ కార్యక్రమాన్ని తీసుకుందని, ఆర్డీవో సూర్యనారాయణరెడ్డి చెప్పారు. అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని, అర్హులైన ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని, ఎక్కడా చిన్న లోపం కూడా జరగకుండా పనిచేయాలని అన్నారు. మాజీ జెడ్పిటిసి, తెలుగుదేశం నాయకులు కుక్కపల్లి ఏడుకొండలు మాట్లాడుతూ, గ్రామంలో అనేక సమస్యలు ఉన్నాయన్నారు. గ్రామంలో కొన్ని ఇళ్లపైగా విద్యుత్తులైను వెళుతుందని, ఇది చాలా ఇబ్బందిగా ఉందని చెప్పారు. డ్రైనేజీ సమస్య ,ఇళ్ల స్థలాల సమస్య గ్రామంలో విపరీతంగా ఉందన్నారు. ఈ విషయమై ఆర్డిఓ హౌసింగ్ ఏఈనీ వివరణ అడిగారు. ఎంపీడీవో బి.రామాంజనేయులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తాసిల్దార్ నాగరాజారావు, మార్టూరు వ్యవసాయ ఉప ఉపసంచాలకులు కెవి శ్రీనివాసరావు, పంగులూరు మండల వ్యవసాయ అధికారి సుబ్బారెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ రామ్ కుమార్ ,ఏపీఎం జ్యోతి ప్రసాద్, ఏపీఓ సంతోషమ్మ ,పంచాయితీ సెక్రటరీ జానీ బేగం, తదితరులు మాట్లాడారు. అనంతరం గ్రామంలో కొన్ని ఇల్లు దగ్గరకు వెళ్లి ,ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్ అంటించి, కరపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం అధ్యక్షులు రావూరి రమేష్ బాబు, నాయకులు గుదిబండ్ల ఆదిరెడ్డి, గరిమిడి జగన్మోహన్రావు, అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీ బాలుకు ఘన నివాళులు..

### త్వరలో చీమకుర్తిలో ఎస్పీ బాలు విగ్రహం ఏర్పాటు: డాక్టర్ మద్దాళి



చీమకుర్తి, మేజర్‌న్యూస్: వేలాది పాటలతో కోట్లాది మనసుల్లో గాన గంధర్వుడు ఎస్పీ బాల సుబ్రమణ్యం చిరస్మరణయంగా నిలిచిపోయారని డాక్టర్ మద్దాళి మాధవరావు పేర్కొన్నారు. బుధవారం చీమకుర్తి పట్టణంలోని ఎస్‌కేఆర్. బదిరుల పాఠశాలలో శ్రీ అభయ కళా రాదున సాంస్కృతిక సాహిత్య సేవా సంస్థ, శ్రీ అభయ సేవ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మద్దాళి మాధవరావు ఆధ్వర్యంలో గాన గంధర్వుడు స్వర్గీయ ఎస్పీ బాలసుబ్రమణ్యం తృతీయ వర్ధంతిని నిర్వహించారు. తొలుత ఎస్పీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ మద్దాళి మాధవరావు మాట్లాడుతూ చీమకుర్తి పట్టణంలోని ఘంటసాల విగ్రహం పక్కన త్వరలో గానగంధర్వుడు ఎస్పీ బాల సుబ్రమణ్యం విగ్రహాన్ని దాతల సహాయ సహకారాలతో ఏర్పాటు చేస్తున్నట్లు డాక్టర్ మద్దాళి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎస్ కే ఆర్ బదిరుల పాఠశాల కరస్పాండెంట్ ఎస్ అంజిరెడ్డి, ఉపాధ్యాయులు సుబ్బారెడ్డి, లక్ష్మణ బాబు, బాలగంగాధర్ రావు, పద్మావతి, సుశీల, పావని పాల్గొన్నారు.

## చీమకుర్తిలో పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ




చీమకుర్తి, మేజర్‌న్యూస్: ఇంటింటా పొదుపు పంట రెండవ విడత కార్యక్రమంలో భాగంగా బుధవారం చీమకుర్తి తపాలా కార్యాలయ పరిదిలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు తపాలా పథకాలు గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం డివిజన్ సీనియర్ సూపరింటెండెంట్ ఎండి జాఫర్ సిద్ధిక్, ఒంగోలు పశ్చిమ మండల ఇన్స్పెక్టర్ ప్రవీణ్ రాజ్ చీమకుర్తి సబ్ పోస్ట్మ మాస్టర్ శ్రీ.కాలే రామారావు మస్తాన్ వలి మరియు సిబ్బంది పాల్గొన్నారు

## పర్చూరు ప్రభుత్వ వైద్యశాలకు అరుదైన గౌరవం

- -జాతీయ స్థాయి ప్రత్యేక గుర్తింపు సిహెచ్‌సి సొంతం
- -కార్పొరేట్ స్థాయి సేవలకు ప్రత్యేక హోదా
- -83.47 స్కోర్‌తో అగ్రభాగాన పర్చూరు సిహెచ్‌సి
- -వైద్య బృందానికి ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక అభినందనలు



పర్చూరు, మేజర్‌న్యూస్: పర్చూరు ప్రభుత్వ వైద్యశాలకు (కమ్యూనిటీ హెల్త్ సెంటర్) అరుదైన గౌరవం లభించింది. ఉత్తమ సేవలందించిన పర్చూరు సిహెచ్‌సి జాతీయస్థాయిలో అగ్రభాగాన నిలిచి ప్రత్యేక గుర్తింపును సొంతం చేసుకుంది. ఇటీవల నేషనల్ హెల్త్ సిస్టం రీసెర్చ్ సెంటర్, మినిస్ట్రీ ఆఫ్ హెల్త్ మరియు ఫ్యామిలి వెల్ఫేర్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, న్క్వాస్, ఆధ్వర్యంలో పర్చూరు ప్రభుత్వ వైద్యశాలలో సెప్టెంబర్ 9, 10 తేదీలలో రెండు రోజులు పాటు సర్వే నిర్వహించింది. ఈ సర్వేలో పర్చూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ 83.47 శాతం స్కోర్ సాధించి జాతీయస్థాయిలో నిలిచింది. బాపట్ల జిల్లాలోని అరుదైన అవకాశాన్ని పర్చూరు సిహెచ్‌సి దక్కించుకుంది. ప్రధానంగా ఎమర్జెన్సీ, ఓపి ఔట్ పేషెంట్, ఇన్ పేషెంట్, ల్యాబ్, ఫార్మసీ, క్లీన్ అండ్ గ్రీన్, ఆపరేషన్ థియేటర్ సేవలు, యాక్సిడెంట్ కేసులు సేవలలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఇందుకు గాను కేంద్ర ప్రభుత్వ ఆరోగ్యశాఖ, కుటుంబాల సంక్షేమం, న్ క్వాస్‌లు ఈ గుర్తింపును అందించింది. అయితే ప్రత్యేక గుర్తింపు సాధించిన పరుచూరి పిహెచ్సికి కేంద్రం ప్రత్యేక నిధిని అందించనుంది.

### ఎమ్మెల్యే ఏలూరి కృషి



2014లో ఎన్నికైన ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రజా ఆరోగ్యానికి పెద్దపీట వేశారు. ఆసుపత్రి అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించారు. ఐదు కోట్లతో ఆసుపత్రిలో అన్ని వసతులు అందుబాటులో తీసుకొచ్చారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యసేవలు అందిస్తూ ప్రతినిత్యం వందలాది రోగులకు సేవలందిస్తూ కార్పొరేట్ వైద్యశాలగా గుర్తింపు తెచ్చుకుంది. ప్రధానంగా 5 పడకలుగా ఉన్న పర్చూరు వైద్యశాలను 30 పడకల వైద్యశాలుగా తీర్చిదిద్దారు. ఇద్దరు డాక్టర్లు ఉన్న వైద్యశాలను ఎనిమిది మంది వైద్యులు సేవలు నిర్వహించేలా ప్రత్యేక చొరవ చూపారు.

### వైద్య బృందానికి ఎమ్మెల్యే అభినందనలు

జాతీయ స్థాయిలో పర్చూరు పిహెచ్‌సి ప్రత్యేక గుర్తింపు గుర్తింపు లభించడం పట్ల ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఆసుపత్రి జాతీయస్థాయిలో హోదా పొందేందుకు విశేష కృషి చేసిన సూపరింటెండెంట్, డాక్టర్ గరికపాటి సిద్ధార్థను ప్రత్యేకంగా అభినందించారు. కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

## మాగుంట పార్వతమ్మకు పలువురు ఘన నివాళి



పంగులూరు, మేజర్‌న్యూస్: మాజీ ఎంపీ దివంగత మాగుంట సుబ్బ రామిరెడ్డి సతీమణి మాగుంట పార్వతమ్మ అకాల మరణం బాధాకరమని పంగులూరు యం ఎస్ ఆర్ అండ్ బి ఎన్ ఎం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మేకల ఉషారాణి అన్నారు. బుధవారం మాగుంట పార్వతమ్మ మరణించడంతో స్థానిక ఎంఎస్‌ఆర్ అండ్ బిఎన్‌ఎం కళాశాలలో సంతాప సభ నిర్వహించారు. మాగుంట పార్వతమ్మ చిత్రపటానికి ప్రిన్సిపాల్ ఉషారాణి, పిడి సీతారామిరెడ్డి, అధ్యాపక బృందం పూలమాలవేసి నివాళులర్పించారు. పంగులూరులో కళాశాల స్థాపన కోసం, కళాశాలల అభివృద్ధి కోసం మాగుంట పార్వతమ్మ కృషి చేశారని పలువురు కొనియాడారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రావూరి రమేష్, జడ్పిటిసి రాయిని ప్రమీల వెంకట సుబ్బారావు, జాగర్లమూడి సుబ్బారావు(జే కే సి), చిలుకూరి వీరరాఘవయ్య, బాచిన చౌదరి బాబు, ఐ సుబ్బారావు, మేకల రవీంద్రనాథ్ రెడ్డి (అడ్వకేట్),పొలు, శివారెడ్డి, కీర్తిశేషులు మాగుంట పార్వతమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని పలువురు సంతాపం తెలిపారు.

## ప్రజా సేవకే అంకితమైన మాగుంట కుటుంబం

### పార్వతమ్మ మృతి జిల్లా ప్రజలకు తీరని లోటు: గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మేజర్‌న్యూస్: ప్రజా సేవకే మాగుంట కుటంబం అంకితం అని మాజీ యంపి మాగుంట పార్వతమ్మ మృతి జిల్లా ప్రజలకు తీరని లోటు అని దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. ఒంగోలు మాజీ ఎంపీ, కావలి మాజీ ఎమ్మెల్యే మాగుంట పార్వతమ్మ మృతిచాల బాధాకరం అని దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. మాజీ ఎంపీ మాగుంట సుబ్బరామిరెడ్డి సతీమణి పార్వతమ్మ అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందడం బాధాకరమన్నారు. పార్వతమ్మ ఎంపీగా, ఎమ్మెల్యేగా విశేషసేవలందించారని కొనియాడారు. ఒంగోలు, నెల్లూరు జిల్లాల రాజకీయాల్లో మాగుంట కుటుంబానికి ప్రత్యేకమైన గుర్తింపు ఉందన్నారు. దశాబ్దాలుగా ప్రజల అభ్యున్నతికి పాటు పడుతూ స్థానిక ప్రజలతో మాగుంట కుటుంబానికి విడదీయలేని అనుబంధం ఉందన్నారు. పార్వతమ్మ మృతి ప్రకాశం జిల్లా ప్రాంత ప్రజలకు తీరని లోటు అని ఆమె అన్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని గొట్టిపాటి లక్ష్మి తెలిపారు.

## జాతీయస్థాయి ఖో ఖో పోటీలకు పంగులూరు హైస్కూలు విద్యార్థుల ఎంపిక







పంగులూరు, మేజర్ న్యూస్: జార్ఖండ్ రాష్ట్రంలోని షిండిగి పట్టణంలో జరగనున్న యు-14 జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు మండల కేంద్రం పంగులూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యా రాలు కే రమాదేవి తెలిపారు. పాఠశాలలో 9వ తరగతి విద్యనభ్యసిస్తున్న ఆళ్ల శ్రీను, వీరం వెంకటేశ్వర్లు, 8వ తరగతి చదువుతున్న వల్లి సాగర్‌లు విద్యతో పాటు క్రీడలలో కూడా ప్రావీణ్యం పొందారన్నారు. స్థానిక ఎస్ఆర్ఆర్ అకాడమీ పిడి సీతారామరెడ్డి సారథ్యంలో ఖోఖో లో మెలుకువలు నేర్చుకొని జాతీయస్థాయి ఖోఖో పోటీలలో పాల్గొనబో తున్నారని తెలిపారు. జాతీయ స్థాయి పోటీలలో విజయం సాధించి పతకాలు పొంది పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకు రావాలని హెచ్‌ఎం రమాదేవి, ఉపాధ్యాయ బృందం క్రీడాకారులను అభినందించారు. వీరికి అత్యుత్తమ శిక్షణను ఇచ్చిన కళాశాల పిడి మేకల సీతారామరెడ్డి కి ఉపాధ్యాయ బృందం కృతజ్ఞతలు తెలియజేశారు

## శింగరకొండలో మన్యసూక్త పారాయణం, హోమం



అద్దంకి మేజర్‌న్యూస్: తితిదే మాజీఛైర్మన్, రాజ్యసభ సభ్యులు వైవీ సుబ్బారెడ్డి కుటుంబ సభ్యుల పేరుతో శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి ఆలయం వద్ద బుధవారం మన్య సూక్త పారాయణం, హోమం నిర్వహించారు. తొలుత మన్యసూక్తహోమం నిర్వహణకు రూ.3 వేలు టిక్కెట్ రుసుము చెల్లించారు. అనంతరం మన్యసూక్త పారాయణంకు రూ.1100లు చెల్లించి రశీదు పొందారు. దాని ప్రకారం బుధవారం మధ్యాహ్నం హోమం, పారాయణం నిర్వహించారు. ఈవిషయమై ఆలయ సహాయ కమిషనర్ టి.సుభద్రను వివరణ కోరగా సంబంధిత వ్యక్తులు అంతర్జాలం ద్వారా పూజకు సంబంధించి నమోదు చేసుకుని, రశీదు పొందిన నేపథ్యంలో పూజలు జరిగాయన్నారు. అయితే ఓవైపు తిరుమల లడ్డూ వివాదం ఏర్పడిన నేపద్యంలో ఇలాంటి కార్యక్రమాలు శింగరకొండలో నిర్వహించడం పట్ల స్థానికులు చర్చించుకుంటున్నారు.

## కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి గొట్టిపాటి

సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండలంలోని సజ్జాపురం గ్రామానికి చెందిన టిడిపి నాయకులు తేలప్రోలు వెంకటరావు మాతృమూర్తితేలప్రోలు కనకమ్మ మంగళవారం సాయంత్రం మృతి చెందగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ బుధవారం ఉదయం ఆమె మృతదేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు కనకమ్మ గతంలో సజ్జాపురం గ్రామానికి రెండుసార్లు సర్పంచ్ గా పనిచేశారని నిబద్ధతతో గ్రామాభివృద్ధికి కృషి చేశారని ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట బాపట్ల పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి తేలప్రోలు రమేష్ బాబు అట్లా పెద్ద వెంకటరెడ్డి చింత రామారావు చినగాలయ్య తదితరులు పాల్గొన్నారు



# మాగుంటకు సిఎం ఫోన్

## పార్వతమ్మ మృతి పట్ల సంతాపం, పరామర్శించిన సిఎం



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డికి ఫోన్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రినారా చంద్ర బాబు నాయుడు పరామర్శించారు. మాజీ పార్లమెంట్ సభ్యులు మాగుంట పార్వతమ్మ స్వర్గస్తులైన సందర్భంగా ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, మాగుంట సుబ్బరామరెడ్డి మనవడు మాగుంట సుబ్బరామ్‌బాబుతో ఫోన్‌లో పరామర్శిం చారు. అనంతరం ప్రభుత్వం తరపున మంత్రి సమక్షంలో ప్రభుత్వ అధికార లాంఛనాలతో పార్వతమ్మకి అంత్యక్రియలు ఏర్పాటు చేస్తామని కుటుంబ సభ్యులకు తెలియజేశారు.

## మాగుంట కార్యాలయంలో పర్వతమ్మకు ఘన నివాళి



అనారోగ్యతంలో మృతి చెందిన మాజీ పార్లమెంట్ సభ్యులు మాగుంట పార్వతమ్మకు పలువురు ఘన నివాళులర్పించారు. బుధవారం ఉదయం ఒంగోలులోని మాగుంట కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నాయకులు అయినాబత్తిన ఘనశ్యామ్, తాతా ప్రసాద్, బెల్లం సత్యనారాయణ, కుప్పా రంగసాయి, ఆత్మకూరి బ్రహ్మయ్య, కండె శ్రీనివాసులు, కుమార స్వామి, కుమార్, కార్పొరేటర్ రమేష్, బొద్దులూరి నరసింహులు, తిరుమలశెట్టి శ్రీనివాసరావు, రామారావు, ఆళ్ల శ్రీనివాస రెడ్డి, మేడిది రవి, చిలిపి శ్రీనివాస రెడ్డి, రాము, స్వర్ణ శ్రీహరి, జజ్జర బాల కోటయ్య, మల్లవరపు కృష్ణ రెడ్డి, ముజీబ్, షేక్ నసీర్, తదితర నాయకులు, మాగుంట అభిమానులు పాల్గొని నివాళి అర్పించారు.

## వరద బాధితులకు ఇండియన్ టు బాకో అసోసియేషన్ రూ.50లక్షలు విరాళం

### సిఎం చంద్రబాబుకు నగదు చెక్కు అందజేత



ఒంగోలు, మేజర్‌న్యూస్ : విజయవాడ వరద బాధితులకు సహాయార్థం ఇండియన్ టు బాకో అసోసియేషన్ రూ 50 లక్షలు విరాళం అందించింది. బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడ్నీ కలిసి నగదు చెక్కును అందజేశారు. విరాళం అందించిన అసోసియేషన్ ప్రతినిధులను ముఖ్యమంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏపి మారిటైం బోర్డు కార్పొరేషన్ ఛైర్మన్ దామచర్ల సత్య, అసోసియేషన్ ప్రెసిడెంట్ పోలిశెట్టి శ్యాంసుందర్, సెక్రెటరీ వైఎ చౌదరి, వైస్ ప్రెసిడెంట్‌లు ఎం. రమేష్ బాబు, ఆర్ జీవన్, ట్రెజరర్ గుత్తా వాసుబాబు, ఐటిసి నుండి పి. వెంకట్రామిరెడ్డి, విఎస్‌టి ఇండస్ట్రీస్ నుండి డాక్టర్ టి. లక్ష్మీనరసయ్యలు ఉన్నారు.

# వైసీపీ పాలనలో గ్రామాల అభివృద్ధి శూన్యం

గ్రామాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం

త్వరలో తాళ్లూరు గంగవరం డబల్ రోడ్డు నిర్మాణం

'ఇది మంచి ప్రభుత్వం'లో గొట్టిపాటి లక్ష్మి




తాళ్లూరు, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు అయిన సందర్భంగా మండల కేంద్రమైన తాళ్లూరులో జరిగినటివంటి సభలో ఆమె మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలు పరిస్థితులు చూసిన ఆంధ్ర రాష్ట్ర ప్రజలు జగన్ పాలన పట్ల విసుగు చెంది ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడవాలి అంటే సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న అభివృద్ధి ప్రదాత నారా చంద్రబాబు నాయుడుకి కూటమి పార్టీలకు పూర్తి అధికారం అందించారని తెలి పారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. 40 సంవత్సరాలు సుదీర్ఘ రాజకీయ చరిత్ర గల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాలుగోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి రాష్ట్రాన్ని సంక్షేమ అభివృద్ధి పథంలోకి తీసుకువెళుతున్నారు. వ్యవసాయశాఖ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ పరిశీలించి పొలం బడి పోస్టర్ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు మండల పార్టీ అధ్యక్షుడు ఓబుల్‌రెడ్డి పార్లమెంట్ కార్యవర్గ సభ్యులు కొండారెడ్డి, మనం రమేష్ బాబు, వల్లపనేని సుబ్బయ్య, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి గొల్లపూడి వేణు బాబు, యువ నాయకులు ఐ.శ్రీనివాసరెడ్డి, సాగర్, యతం శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ ఐ.రమణారెడ్డి, ఆర్.పరిశుద్ధ రావు, రాష్ట్ర మైనార్టీ సెల్ నాయకులు షేక్ బడే, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి మేడగం వెంకటేశ్వర్ రెడ్డి, బీసీ సెల్ నాయకులు వెంకా రెడ్డి, పిన్నిక రమేష్, రాచకొండ వెంకట్రావు, వెలుగు సుబ్బారావు, ఆదినారాయణ రెడ్డి, వై.కాశి రెడ్డి, కే.రామ లక్ష్మయ్య, ఎస్.సురేష్, లక్ష్మి నారాయణ, తిరుపతి స్వామి, డానీ, మహిళా నాయకురాలు ఎం.సుజాత, మండలం కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

ఆసుపత్రి పరిసరప్రాంతం పరిశుభ్రంగా ఉంచుకోవాలి - కమ్యూనిటీ వైద్యశాలను సందర్శించిన మంత్రి డా. స్వామి







కొండేపి, మేజర్‌న్యూస్ : ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో వైద్యాధికారులు సమర్థవంతంగా పనిచేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, వైద్యులను ఆదేశించారు. బుధవారం ఉదయం మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియాతో కలసి కొండపి కమ్యూనిటి వైద్యశాలను సందర్శించి రోగులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ఓపి గదులను, అత్యవసర సేవా విభాగంను, ఎక్స్‌రే, ఎన్‌టిఆర్ వైద్య సేవల కౌంటర్‌ను, కాన్పులు, పిల్లల వార్డులను, మందుల స్టోరేజి విభాగాలను తదితర విభాగాలను, హాజరు పట్టికలను క్షుణ్ణంగా పరిశీలించి ఆస్పత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. ఆసుపత్రి నిర్వహణపై ఈ సందర్భంగా మంత్రి అసంతృప్తిని వ్యక్తం చేస్తూ, ఆసుపత్రి నిర్వహణపై వైద్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మంత్రి, వైద్యులను ఆదేశించారు. ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవల వివరాలను రోగులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో వున్న గదులను ఒక క్రమ పద్ధతిలో వినియోగించుకుంటూ ఆసుపత్రి నిర్వహణ పటిష్టంగా నిర్వహించాలన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఈ సందర్భంగా మంత్రి, వైద్యులకు సూచించారు. మంత్రి వెంట ఆర్డిఓ సుబ్బారెడ్డి, ఆసుపత్రి సుపరింటెండెంట్ డా. వరలక్ష్మి, వైద్యులు, తహసిల్దార్ మురళి, ఆసుపత్రి వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలం

## - కలెక్టరేట్ వద్ద 'తాలి బజావ్'లో కాంగ్రెస్ నేతలు




ఒంగోలు, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిన నేపథ్యంలో మొద్దు నిద్రలో ఉన్న ప్రభుత్వాన్ని నిద్ర లెపేందుకే కాంగ్రెస్ పార్టీ ఈ నిరసన కార్యక్రమం చేపట్టింది అని డిసిసి అధ్యక్షులు షేక్ సైదా పేర్కొన్నారు. తాళి బజావ్ కార్యక్రమాన్ని బుధవారం ప్రకాశం భవనం ఎదుట నిర్వహించారు. 100 రోజుల్లో ప్రభుత్వం కూటమి ప్రభుత్వం చేసింది ఏమి లేదు కానీ ' ఇది మంచి ప్రభుత్వం' అని గత వైసిపి ప్రభుత్వం మాదిరిగానే ఇంటింటికీ స్టికర్స్ వేస్తున్నారు అన్నారు. రైతులకు హామీ ఇచ్చిన రూ.20,000 ప్రభుత్వం ఇవ్వలేదు అని, ఖరీఫ్ సీజన్ పోయి రబీ సీజన్ కూడా వస్తున్న రైతన్నలకు సాయం అందలేదు. 100 రోజుల్లో ప్రభుత్వం నడపడంలో కేంద్రంలో కూడా ఎన్డీఏ కూటమి విఫలం అయ్యింది అని రాష్ట్ర కాంగ్రెస్ ఉపధ్యక్షులు శ్రీపతి ప్రకాశం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఒంగోలు నగర అధ్యక్షురాలు తుర్కపల్లి నాగలక్ష్మి, ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎంఎల్‌ఏ అభ్యర్థులు పగడాల పెద్ద రంగా స్వామి, పుట్లూరు కొండా రెడ్డి, దేవరపల్లి సుబ్బా రెడ్డి, జావేద్ అన్వర్, పాలపర్తి విజేష్ రాజ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉద్దంది మల్లికార్జున, షేక్ రసూల్, ఉంగరాల శ్రీను, మన్నం ప్రసన్న రాజు, బొడ్డు సతీష్, మెడబలికి వెంకటేశ్వర్లు, గోరంట్ల కోటేశ్వరరావు, షజిద్ ఖాన్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేహాన్న భాను, యూత్ కాంగ్రెస్ నాయకులు కైపు వెంకట కృష్ణా రెడ్డి, నాయబ్ రసూల్ పాల్గొన్నారు.

# 'ఇది మంచి ప్రభుత్వం'లో ఎమ్మెల్యే బి.ఎన్.విజయ్‌కుమార్

మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని బసవన్నపాలెం గ్రామంలో జరిగిన ఇది మన మంచి ప్రభుత్వం కార్యక్రమంలో సంతనూతల పాడు నియోజకవర్గ శాసనసభ్యులు బి.ఎన్. విజయ్‌కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చి 100 రోజులలో ఎన్నో మంచి కార్యక్రమాలు చేసింది. ఈ గ్రామంలో సైడ్ డ్రైన్స్, సీసీ రోడ్డుస్ స్ట్రీట్ లైట్స్,నీళ్లు, ఇల్లు అనేక సమస్యలను పరిష్కారం చేస్తాని అని అన్నారు. గ్రామంలో ఇంటి ఇంటికి వెళ్లి ఇది మంచి ప్రభుత్వం కరపత్రలను ఎమ్మెల్యే విజయ్ కుమార్ అందచేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు చౌటా శ్రీనివాసరావు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మండవ జయంత్ బాబు, గ్రామ పార్టీ అధ్యక్షులు కొప్పోలు విశ్వనాథం, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మండవ రంగారావు, సీనియర్ నాయకులు అబ్బూరి శేషగిరిరావు, రెబ్బవరపు ప్రభాకర్ రావు, మండవ గోవిందరాజులు, ఆర్ల రామాంజనేయ ప్రసాద్, ఆర్ల శివరాం, నల్లూరి కృష్ణారావు, మండవ లక్ష్మీనారాయణ, మండవ గోపి, మండవ శ్రీనివాసరావు, మండవ వాసు, గుడిపాటి రాజా, మండవ రత్నాకర్, మండవ మారుతి, బొబ్బూరి రాంబాబు,తుమ్మల వీరాంజనేయులు, ఆర్ల అమరయ్య, మద్దినేని శ్రీరామ్, అబ్బూరి చైతన్య, పైనీడి సాయి, వీరగంధం శేఖర్, గ్రామస్తులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దామచర్లపై విమర్శలు చేస్తే ఊరుకోము

## బాలినేని అక్రమాలపై పవన్ కల్యాణ్ విచారణ చేయాలి - మీడియాతో టిడిపి నేత పెద్దిరెడ్డి సూర్య ప్రకాష్‌రెడ్డి




ఒంగోలు, మేజర్‌న్యూస్:జనసేనలోకి చేరబోతున్న మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి అవినీతి, అక్రమాలపై పవన్ కల్యాణ్ విచారణ చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని టిడిపి నేత పెద్దిరెడ్డి సూర్య ప్రకాష్‌రెడ్డి అన్నారు. ఒంగోలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పెద్దిరెడ్డి సూర్య ప్రకాష్‌రెడ్డి మాట్లాడారు. సంతమగులూరు, బల్లికురవ మండలలో ప్రమాణ స్వీకారం చేసిన 48 గంటల్లోనే 585 ఎకరాలు అటవీ భూమి కబ్జా చేసి తన కుటుంబానికి దారాదత్తం చేశాడు. దానికి సంబంధించిన సాక్ష్యాలు కూడా చూపిస్తున్న. పవన్‌కళ్యాణ్ బాలినేనిశ్రీనివాసరెడ్డి యొక్క అవినీతి గురించి తెలుసు కోవాలన్నారు. మేము బాలినేని అవినీతికి సంబంధించిన సాక్ష్యాలు చూపిస్తున్నామన్నారు. జనసేన సిద్ధాంతాలకు వ్యతిరేకంగా నడుచుకున్న బాలినేనిపై అవినీతి ఆరోపణలు వల్ల 2024లో దామచర్ల అత్యధిక మెజారిటీతో గెలిచాడు అంటే బాలినేని చేసిన అవినీతి ప్రజల గుర్తించి అర్థం చేసుకోవడం వలన్నారు. బాలినేని కేవలం తన అవినీతి ఆరోపణల నుంచి తప్పించుకోవడానికి జనసేనలోకి వస్తున్నారని, ఐదు సంవత్సరాలలో బాలినేని శ్రీనివాస్ రెడ్డి ప్రస్తుత ఒంగోలు శాసనసభ్యుడిన దామచర్ల జనార్ధన్‌ని ఎంతో ఇబ్బంది పెట్టాడని అలాంటి బాలినేని శ్రీనివాస్ రెడ్డిని ఇప్పుడు కూటమిలో చేర్చుకుంటే ప్రజలు ఎంతో నమ్మకంగా గెలిపించిన దామచర్ల జనార్ధన్ పై మచ్చ పడుతుందని, బాలినేని లాంటి అవినీతిపరుడిని పార్టీలో చేర్చుకోవద్దని పవన్ కళ్యాణ్‌ని కోరుతున్నామన్నారు. అలాగే డొక్కా సీతమ్మ అనే క్యాంటీన్ పెట్టి పవన్ కళ్యాణ్ మెప్పుకోసం పనిచేస్తూ బాలినేనికి ఎల్లప్పుడూ అండగానే ఉంటూ ఎన్డీఏ కూటం నేతలను మోసం చేస్తున్న జడాబాల నాగేంద్ర లాంటివాళ్ళు తమ తప్పు తెలుసుకోవాలని, తమ శాసన సభ్యుల్ని గౌరవం తగ్గించేలా మాట్లాడటం జడాబాల నాగేంద్రకు తాగుదువు అని, ఇటువంటి చర్యలు మళ్లీ రిపీట్ అయితే ఈసారి మాటలతో కాదు చేతలతో సమాధానం చెప్పవలసి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గుర్రాల రాజవిమల్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిమాపక కేంద్ర స్థలాన్ని పరిశీలించిన జాయింట్ కలెక్టర్

పొదిలి, మేజర్ న్యూస్: మండలంలోని కంబాలపాడు గ్రామ సర్వేనెంబర్ 172/1 దాఖలాలో 1.50 ఎకరాల భూమిని అగ్నిమాపక కేంద్రం ఏర్పాటుకు కేటాయించారు. అగ్నిమాపక కేంద్రం ఏర్పాటుకు కేటాయించిన స్థలాన్ని బుధవారం జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల్ కృష్ణ , కనిగిరి ఆర్టీవో జాన్ ఎరివిన్ లు పరిశీలించారు. ఆ ప్రదేశంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటుకు తీసుకోవాల్సిన పలు సూచనలు, సలహాలను వారు అధికారులకు వివరించారు. వారి వెంట తహసిల్దార్ ఎం వి కృష్ణారెడ్డి, ఫైర్ సిబ్బంది, మండల సర్వేయర్, ఇంచార్జ్ ఆర్ ఐ కిలారి సుబ్బారావు తదితరులు ఉన్నారు.



# పి.నాయుడుపాలెంలో సమాచార హక్కు చట్టంపై అవగాహన

చీమకుర్తి, మేజరన్యూస్: మండలంలోని పడమటి నాయుడుపాలెంలో బుధవారం సమాచార హక్కుచట్టం -2005 పై మండల స్థాయిలో అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది.కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి డి.వి. భాస్కర్ అధ్యక్షత వహించినారు. మండలం వ్యవసాయ అధికారి మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 11-5-2005 న పార్లమెంట్ లో ఆమోదం పొందినది. 15-6-2005 న రాష్ట్రపతి ఆమోదించారు.

12-10-2005న ఆమోదంలోకి వచ్చింది అని తెలియజేశారు. ఈ చట్టం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అధికార యంత్రాంగం లో పారదర్శకత తీసుకురావటం, అవినీతిని అరికట్టడం, ప్రభుత్వం వాటి విభాగాలు ప్రజలకు జవాబుదారిగా ఉండటం, సమాచారం పారదర్శకత ఉండటం,గురించి వివరించారు. ప్రభుత్వ కార్యక్రమాలు సమర్థవంతంగా నిర్వహించడం,ప్రభుత్వ యంత్రాంగం నుండి ఈ చట్టం ద్వారా ఎలాంటి సమాచారం అయిన పొందవచ్చు అని తెలియజేశారు అలాగే ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సెక్షన్ 5(1)మేరకు పౌర సమాచార అధికారి, సహాయ పౌర సమాచార అధికారి ఉంటారని తెలియజేశారు. సమాచార హక్కు చట్టం లో దరఖాస్తు రుసుము ఎలా చెల్లించాలి,మరియు చట్ట పరిధి లో సెక్షన్ ల గురించి వివరించడం జరిగింది.

ఈ అవగాహనా సదస్సుకు, రెవెన్యు అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, వ్యవసాయ గ్రామ సహాయకులు ,రైతులు పాల్గొన్నారు.




# ఎయిడ్స్ వ్యాధి నిర్మూలన, నియంత్రణపై అవగాహన

అద్దంకి మేజర్‌న్యూస్: హెచ్ఐవి,ఎయిడ్స్ నియంత్రణ సంస్థ హెల్ప్ టిఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి వి సాగర్ ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీ సాధన జూనియర్ కాలేజీలో మీకు తెలుసా ఐ.ఈ సి హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి నిర్మూలన, నియంత్రణ పై అవగాహన కార్యక్రమం బుధవారం జరిగింది.ఎయిడ్స్ వ్యాధి నిర్మూలన, నియంత్రణ మరియు మద్యపానం, మాదకద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. అతి చిన్న వయసులోనే కొంతమంది విద్యార్థులు మాదకద్రవ్యాలకు బానిసలై విచ్చలవిడి శృంగారంలో పాల్గొని హెచ్ఐవి వ్యాధిగ్రస్తులు అవుతున్నారని ఇది చాలా బాధాకరమైన విషయం అని, మద్యం మాదకద్రవ్యాలకు బానిసలు కావద్దని పేర్కొన్నారు. కళాశాల కరెస్పాండెంట్ బొడ్డు నాగార్జున మాట్లాడుతూ యువత సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని మీ ఉజ్వల భవిష్యత్ ను అపోహలకు అనాలోచిత ఆలోచనకు వెళ్లి జీవితం నాశనం చేసుకోవద్దు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో డైరెక్టర్ వెంకట్రావు, పి ఈ లు మాలేశ్వరి, శివ పార్వతి, కళాశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు

## వాహనదారులను హెచ్చరించిన సిఐ టి వెంకటేశ్వర్లు



పొదిలి, మేజర్‌న్యూస్: వాహనదారులు పట్టణంలో ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ టీ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. బుధవారం స్థానిక పెద్ద బస్టాండ్, చిన్న బస్టాండ్ సెంటర్లలో ట్రాఫిక్ నిబంధనలకు వ్యతిరేకంగా ప్రయాణిస్తున్న వాహనదారులకు ఆయన పెనాల్టీలు విధించారు. ఇప్పటికే అనేక పర్యాయాలు వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగించడం జరిగిందని అయినప్పటికీ వాహనదారుల్లో ఏమాత్రం భయం కలగలేదన్నారు. ఇప్పటికైనా వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పక పాటించాలని లేకుంటే అట్టివారిపై కేసులు నమోదు చేయడంతో పాటు పెనాల్టీలు విధించడం జరుగుతుందని హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించని ఎంతటి వారైనా వారిపై శాఖా పరంగా చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు భారీగా పెనాల్టీలు విధించడం జరుగుతుందన్నారు. వాహన తనిఖీల్లో పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రాయశ్చిత్త దీక్షను పల్లె పల్లెకు తీసుకువెళ్లాలి



అద్దంకి మేజర్‌న్యూస్:రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్ష లక్ష్యాన్ని పల్లె పల్లెకు తీసుకువెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందని జిల్లా సంయుక్త కార్యదర్శి చల్లా కృష్ణ, జిల్లా ప్రోగ్రాం కమిటీ చెవుల వెంకట్రావు అన్నారు. పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయం వద్ద బుధవారం ఉదయం జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. యావత్ హిందువులు కొలిచే వెంకటేశ్వరస్వామి లడ్డూ ప్రసాదంలో కల్తీ జరిగినట్లు వచ్చిన ఆరోపణల నేపథ్యంలో తమ అధినేత పిలుపు మేరకు గ్రామాల్లో ఈనెల 30వ తేదీ దీపారాధన, ఒకటో తేదీన ఓంనమఃశ్శివాయ పారాయణం, రెండో తేదీన నగర సంకీర్తన, మూడో తేదీ భజన చేయాలని సూచించారు. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండాసనాతన ధర్మ పరిరక్షణ బోర్డు ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో రాష్ట్రంలో 200 ఆలయాలు కూల్చారని,సనాతన ధర్మ పరిరక్షణబోర్డు ఏర్పాటై ఉన్నట్లయితే అలాంటి చర్యలను అడ్డుకునే వారన్నారు. పార్టీలకు అతీతంగా ఈబోర్డు నెలకొల్పాలన్నారు. కార్యక్రమంలో కొట్టె నరసింహారావు, గాదె రామాంజనేయులు, పల్లపోతుల పూర్ణచంద్రరావు, తోట కృష్ణ, చిరంజీవి, జానకిరామయ్య, రాజశేఖర్, సాంబశివరావు పాల్గొన్నారు.

# బియల్‌ఓలు బాధ్యతగా పనిచేయాలి : తహశీల్దార్

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని బూత్ స్థాయి అధికారులు భాధ్యతగా పనిచేసి గ్రామాల్లో వివాదాలకు తావులేకుండా చూడాలని మండల తహశీల్దార్ డి.మంజునాధరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో బియల్‌ఓలు,వివిధ పార్టీలకు చెందిన నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ మండలంలోని పోలింగ్ కేంద్రాలకు సంభందించి పాత భవనాలను గుర్తించాలని అదేవిధంగా పోలింగ్ కేంద్రాల చిరునామా మార్పులు ఉన్నట్లయితే తెలియజేయాలని సూచించారు. అంతేకాకుండా ఓటర్ల జాబితాలో సవరణలకు సంభందించి అవగాహన కల్పించి అవసరమైన సవరణ గురించి దరఖాస్తుకు సూచించాలని గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలు ఓటర్ల జాబితా సవరణలపై సమస్యలు రాకుండా బిఎల్‌ఓలు, నాయకులు కృషిచేయాలని అన్నారు. సమావేశంలో తహశీల్దార్, వివిధ పార్టీలకు చెందిన ప్రతినిధులు, బిఎల్‌ఓలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి పోలింగ్ కేంద్రాలను ఎఈఆర్‌ఓలు పరిశీలించాలి



దర్శి, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలోని ప్రతి పోలింగ్ కేంద్రాని ఎ.ఈ.ఆర్.ఓలు పరిశీలించాలని నియోజకవర్గం ఎన్నికల అధికారి యు.వి.ఎస్ లోకేశ్వర రావు కోరారు. దర్శి తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో 282 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని అందులో పురుషులు 114213, మహిళలు 112,129, థర్డ్ జండర్ 8 మంది ఉన్నారని తెలిపారు. నియోజకవర్గంలో మొత్తం 2,26,370 మంది ఓటు హక్కు కల్గి ఉన్నారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో అన్ని రాజకీయ పార్టీలు ఏజంట్‌లు నియమించుట గురుంచి చర్చించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

# ఏల్చూరు వాసికి తెలుగు వెలుగు జాతీయ పురస్కారం

సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండలంలోని ఏల్చూరు గ్రామానికి చెందిన వినుకొండ లింగాచారికి తెలుగు వెలుగు జాతీయ నంది పురస్కారం అందినట్లు గ్రామస్తులు తెలిపారు.

బాపట్ల జిల్లాలో వడ్రంగి కలకు సంబంధించి ఆయన చేసిన సేవలకు గాను ఈ పురస్కారాన్ని ఢిల్లీకి చెందిన నేషనల్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఢిల్లీ ఈ అవార్డును ప్రకటించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు లింగాచారికి అభినందనలు తెలిపారు.

## మండలంలో 'పొలం పిలుస్తుంది'



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని పెద్ద బొమ్మ లాపురం, చిన్నగుడిపాడు గ్రామాలలో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా మండల వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్ ప్రస్తుతం సాగులో ఉన్న ప్రత్తి, మిరప పంటలను క్షేత్ర పర్యటన నిర్వహించడం జరిగింది. ఈ సందర్శనలో మిరప పంటలో సూక్ష్మ దాతు లోపల రాకుండా నివారించడానికి తగు సలహాలు, సూచనలు తెలిపారు. ఈ పంట నమోదు, రైతు వికేవైసీ గురించి, సి.సి.ఆర్.సి కార్డులు, ప్రధాన మంత్రి పసల్ భీమా పథకం గురించి రైతులకు తెలిపారు. రబీ కాలంలో వర్షధార, తక్కువ కాల పరిమితి గల పంటలైన మినుము, అలసంద, జొన్న, శనగ పంటలు సాగు చేయాలనీ రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల కన్వీనర్ సురవరంగండి వీరారెడ్డి, టీడీపీ నాయకులు రమణారెడ్డి, వెంకట రమణ రెడ్డి, చిన్న గుడిపాడు, టీడీపీ నాయకులు శేషాద్రి, గ్రామ వ్యవసాయ సహాయకులు నీలా నాయక్, హరిజన నాయక్, వీఆర్వోలు, పిఎస్‌లు, రైతులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతా హి సేవపై అవగాహన




తాళ్లూరు, మేజర్‌న్యూస్: మహాత్మా గాంధీజీ కేవలం రాజకీయ స్వతంత్రం కాక స్వచ్ఛమైన భారతదేశం మరియు అభివృద్ధిని కూడా ఆకర్షించారు. దీన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్క విద్యార్థులందరూ స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ సాధించి తద్వారా స్వచ్ఛభారతను సాధించే లక్ష్యంతో కృషి చేయాలని ఊటుకూరు కోటయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కె.ఆంజనేయులు తెలియజేశారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో స్వచ్ఛతాహి కార్యక్రమాన్ని డిబిఆర్‌సి రీజనల్ కో-ఆర్డినేటర్ దార్లకోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డిబిఆర్‌సి రాష్ట్ర ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డాక్టర్ బి.రమణమూర్తి మాట్లాడుతూ విద్యార్థి విద్యార్థులందరూ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 17 నుండి అక్టోబర్ 2 తేదీ మహాత్మా గాంధీ జయంతి వరకు స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందున ప్రతి ఒక్కరూ మీ పరిసరాలు శుభ్రత కొరకు, వ్యక్తిగత పరిశుభ్రత కూడా పాటించాలి, ఇతరులను అపరిశుద్ధత చేయనీయకపో వటమే స్వచ్ఛ భారత్ మిషన్ లక్ష్యమని అని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విద్యార్థులు, లెక్చరర్స్ పాల్గొన్నారు.

## నియోజక వర్గ స్థాయిలో గెలుపొందిన తాడివారిపల్లి విద్యార్థులు




తర్లుపాడు, మేజర్‌న్యూస్: మార్కాపురం నియోజకవర్గ స్థాయి ఆటల పోటీల్లో గెలిచిన తర్లుపాడు మండలం, తాడివారిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు 100 మీటర్లు అండర్ 17 ప్రథమ స్థానం, 1500 మీ యన్.అశోక్, టి.హైమవతి ప్రథమ స్థానంలో నిలిచారు. 400మీ ఎం.భానుశ్రీ ప్రథమ స్థానం, 800మీ ఎం.భవాని ప్రథమ స్థానం, షాట్‌పుట్‌లో ఎం.భవాని ద్వితీయ స్థానం అండర్ 14 లాంగ్ జంప్‌లో కె.వెంకట కాశీ నారాయణ్ ద్వితీయ స్థానం, 600మీ కె.వెంకట కాశీ నారాయణ్ ద్వితీయ స్థానం, ఎన్.లక్ష్మి తృతీయ స్థానం, 400మీ ఎన్.మల్లికార్జున ద్వితీయ స్థానం, 200 మీటర్లు యన్.ప్రణతి మొదటి స్థానంలో నిలిచారు. గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులు జిల్లా స్థాయిలో గెలుపొంది పాఠశా లకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ప్రధానోపాధ్యా యులు సయ్యద్ అజీమ్ బాషా, ఉపాధ్యాయులు కోరారు.

# కళాశాలకు వెళ్లాలంటే కాళ్లు తడవకుండా ఎలా..?

పిట్టల వాని పాలెం, మేజర్‌న్యూస్: పిట్టల వాని పాలెం మండలం ఖాజీపాలెం కె.వి.ఆర్ కె.విఆర్ అండ్ ఎం. కె ఆర్ డిగ్రీ కళాశాల డిఎస్ రాజు జూనియర్ కళాశాల విద్యార్థులు కళాశాలలకు వెళ్లాలంటే కాళ్లు తడవకుండా కళాశాలకు వెళ్లే పరిస్థితి కనపడటం లేదు. ఖాజీపాలెం ప్రధాన రహదారి నుండి శివాలయం ప్రక్కనే ఉన్న రహదారి కళాశాలకు వెళ్లేందుకు విద్యార్థులు మోకాళ్ళ లోతు నీళ్లలో నడుచుకుంటూ కళాశాలకు వెళుతున్నారు ఇందుకు ప్రధాన కారణం కళాశాలకు వెళ్లే ప్రధాన రహదారి సరిగ్గా లేకపోవడంతో వర్షపు నీళ్ళు రహదారిపై నిలిచిపోయాయి. విద్యార్థులు తీవ్రం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన కళాశాలకు వెళ్లే రహదారులు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందనంగా ఉంది గతంలో ఇక్కడ ఖాజీపాలెం గ్రామం నుండి మాజీ ఎమ్మెల్యే అనం



తవరం తెలుగుదేశం పార్టీ తరపున గెలిచారు.ఇప్పుడు మరలా పిట్టల వానిపాలెం గ్రామం నుండి మరలా వేగేశన నరేంద్ర వర్మ తెలుగుదేశం పార్టీ తరపున ఎమ్మెల్యేగా గెలుపొందారు ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు రాజకీయ నాయకులు స్పందించి కళాశాలకు వెళ్లే రహదారి వేయిం చాలని కళాశాల విద్యార్థులు వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

## వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు 'పొలం పిలుస్తుంది'

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని చెన్నారెడ్డిపల్లి, నాగేండ్ల ముడుపు గ్రామాలలో అధికారులు, రైతులు కంది, మిరప, వరి పొలాలను మండల వ్యవసాయ అధికారి పరిశీలించి అనంతరం ఏఓ టి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కంది, వరి పంటలలో పచ్చ రొట్టె ఎరువులు వేయుట, జింకు వాడుట, విత్తన శుద్ధి చేయటం ద్వారా సేంద్రీయ వ్యవసాయ పద్ధతులను ఉపయోగించి పెట్టుబడి తగ్గించి అధిక దిగుబడులు పొందుట ద్వారా వ్యవసాయం లాభసాటి కాగలదని తెలియజేశారు. పశువైద్యాధికారిని డాక్టర్ ఎం.నందన మాట్లాడుతూ పశువులలో వచ్చేటువంటి వ్యాధులు నివారణ చర్యల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో



సుబ్బారెడ్డి టిఓ పట్టు శాఖ, వెంకటేశ్వర్లు నాయక్, ఎయంసి సూపర్వైజర్, గ్రామ పెద్దలు వెంకటేశ్వర్ రెడ్డి, వెంకటరెడ్డి, సత్యం, చలమారెడ్డి, రామయ్య, శ్యాం ప్రసాద్, విష్ణు, వెంకట సుబ్బమ్మ, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థుల రక్త వర్గీకరణ పరీక్షలు, అవగాహన

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థుల రక్త వర్గీకరణ పరీక్షల కార్యక్రమం (సాయి లక్ష్మి ల్యాబ్స్ మార్కాపురం) వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాయి లక్ష్మీ ల్యాబ్స్ మార్కాపురం యంఎల్‌టి బి.వెంకటనారాయణ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తప్పనిసరిగా బ్లడ్ గ్రూప్‌ల గురించి తెలుసుకోవాలని తెలియజేశారు. ప్రతి విద్యార్థి సంవత్సరానికి ఒకసారి రక్తదానం చేయాలని తెలిపారు. రక్తదానం చేయుట వలన ఆపదలో ఉన్న వారిని ప్రమాదాల బారి నుండి కాపాడవచ్చు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.సావిత్రి మాట్లాడుతూ బ్లడ్ గ్రూపు రకాలు, రక్తదానం చేయడం వలన కలిగే ప్రయోజనాల గురించి తెలియజేశారు. తదుపరి



ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ కె.విజయబాబు, ఎన్.జయసింహ, జీ.రమేష్, అతిధి అధ్యాపకులు, కళాశాల అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఓటర్ల ప్రక్రియపై రాజకీయ నాయకులతో సమావేశం

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని రాజకీయ నాయకులతో ఓటర్ల ప్రక్రియపై పెద్ద దోర్నాల మండల తాసిల్దార్ కిన్నెర శాంతి సమావేశం నిర్వహించారు. ఈ క్రమంలో తాసిల్దార్ కిన్నెర శాంతి మాట్లాడుతూ నూతనంగా ఓటర్ల ప్రక్రియపై ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని నూతనంగా ఓటర్ నమోదు, చిరునామా మార్పు, ఓటరు జాబితాలో పేర్లు సరి చేసుకోవడం, పేర్లు మార్చుకోవటం, తదితర చేర్పులు, మార్పులు, చేసుకోవడానికి వీలుగా ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసిందని ఓటర్ల ప్రక్రియను మండల పరిధిలోని ఓటర్లకు అవగాహన కల్పించాలని పెద్ద దోర్నాల తాసిల్దార్ శాంతి మండల పరిధిలోని రాజకీయ నాయకుల సమావేశంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ ఏరువమల్లికార్జున రెడ్డి, బట్టు సుధాకర్ రెడ్డి టిఎన్‌టియుసి రాష్ట్ర అధ్యక్షులు, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు చంటి, ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు దొడ్డ శేషాద్రి, షేక్



మంజూర్, జనసేన అధ్యక్షులు కేతి వెంకట మురళి, భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు, సురవరం గండి వీరారెడ్డి, సిపిఐ నాయకులు, పెద్ద దోర్నాల రెవిన్యూ సిబ్బంది, రెవిన్యూ ఇన్స్పెక్టర్ వెలుదండ నాగేశ్వరరావు, డిప్యూటీ తాసిల్దార్ సాలమ్మ, వీఆర్వోలు రామయ్య, కాశిశ్వర్ రెడ్డి, ఏడుకొండలు, సునీత, ఆనందరావు, శ్రీనివాసులు జూనియర్ అసిస్టెంట్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

# చెకుముకి సంబరాలు విజయవంతం

మార్కాపురం, మేజర్‌న్యూస్: జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పాఠశాల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు మార్కాపురం పట్టణంలో వివిధ పాఠశాలలలో బుధవారం విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ చెకుముకి సంబరాల పరీక్షలో 1000 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చెకుముకి సైన్స్ సంబరాల ప్రశ్నాపత్రాలను అరవింద సమగ్ర విద్యాకేంద్రంలో జన విజ్ఞాన వేదిక జిల్లా ఆరోగ్య కన్వీనర్ డాక్టర్ బి.శరత్, ప్రిన్సిపల్ చింత వాణి రాధాకృష్ణ, జన విజ్ఞాన వేదిక నాయకులు ఏనుగుల రవికుమార్, ఏనుగుల శివ, కే.మల్లికార్జున, నారాయణరెడ్డిలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి.శ్రీదేవి, నారాయణ టెక్నో స్కూల్ పాఠశాల ప్రిన్సిపల్ చిదా కిషోర్ కుమార్, పాఠశాల డీన్ ఎం.శశిధర్, కమల హైస్కూల్లో ఆ పాఠశాల



ప్రధానోపాధ్యాయులు ఎం.పి.పుల్లయ్య, సాయి బాలాజీ పాఠశాల ప్రిన్సిపల్ సయ్యద్ మస్తాన్, వైస్ ప్రిన్సిపల్ ఎనిబెర రాజశేఖర్, వాసవి హైస్కూల్లో పాఠశాల ప్రిన్సిపల్ కందెపు రంగయ్య, డైరెక్టర్ కందేరపు రంజిత్, సాయి చైతన్య హైస్కూల్లో పాఠశాల కరస్పాండెంట్ ఎం.చంద్రశేఖర్, ప్రిన్సిపల్ ఎం.శ్రీనివాసులు తదితరులు ఆవిష్కరించారు.

## నూతన బోరు ప్రారంభం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: నగర పంచాయతీ పరిధిలోని 9వ వార్డు అమ్మవారి శాలవీధిలో గల ప్రజలకు నీటి కొరత ఏర్పడింది. ఈ సమస్యను స్థానిక శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా అత్యవసరంగా బోరు ఏర్పాటు చేయమని చెప్పడం జరిగింది. ఆయన ఆదేశాల మేరకు నూతన బోరు కొరకు గిద్దలూరు నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు పట్టణ టిడిపి అధ్యక్షులు షానే షావలి తెదేపా కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఐనముక్కలలో ఇంటింటి ఫీవర్ సర్వే



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పెద్ద దోర్నాల గ్రామంలోని అయినముక్కలలో ఇంటింటి ఫీవర్ సర్వే నిర్వహించారు. చింతల పిహెచ్సి పరిధిలోని అయినముక్కలలో ఇంటింటి ఫీవర్ సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో సబ్ యూనిట్ ఆఫీసర్ రమేష్ బాబు, సూపర్‌వైజర్. ఇజ్రాయెల్ మాట్లాడుతూ జ్వరాలు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, కూలర్లు, ఫ్రిజ్‌లు, టైర్లు, కొబ్బరిబోండాల్లో నీరు నిల్వ నీరు లేకుండా చూసుకోవాలని తెలియచేశారు. సీజనల్ వ్యాధులు రాకుండా అవగాహన కల్పించినారు. ప్రజలకు ఆరోగ్యవిద్య బోధించారు. యాంటీ లార్వా క్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త సుబ్బాయమ్మ, ఆశ కార్యకర్త సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు వెల్లటూరులో విద్యుత్ సరఫరాకు అంతరాయం



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: విద్యుత్ లైన్ మరమ్మత్తులు ఉన్న నేపథ్యంలో భట్టిప్రోలు మండలం వెల్లటూరు గ్రామంలో గురువారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్‌శాఖ ఏఈ ఏడుకొండలు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఉదయం నుండి మధ్యాహ్నం వరకు పల్లెటూరు గ్రామంలో విద్యుత్ సరఫరా నిలిపివేసి విద్యుత్ లైన్‌ల మరమ్మత్తులు చేపట్టనున్నామని ఆయన పేర్కొన్నారు.ఈ అసౌకర్యాన్ని గ్రామ ప్రజలు గ్రహించి సహకరించాలని ఆయన కోరారు.

## గ్రంథాలయం ఆకస్మిక తనిఖీ



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండల శాఖ గ్రంథాలయం లో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. సభ్యత్వ నమోదు పెంచాలని, లీడర్షిప్ పెంచాలని, గ్రంథాలయ సెస్ బకాయిలు వసూలు అప్డేట్ చేయాలని సలహాలు, సూచనలు ఇచ్చారు. గిద్దలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ పేరయ్య విచ్చేసి పదిమంది పిల్లలకు సభ్యత్వ నమోదు చేయించారు. పిల్లలకి దాతగా స్పాన్సర్గా ముందుకొచ్చారు విద్యార్థుల లో గ్రంథాలయానికి అలవాటు కావాలని పుస్తకాలు ఇప్పటినుండే పోటీ పరీక్షలు సంసిద్ధం కావాలని విద్యార్థులలో ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థాయి అధిరోహించాలని మాట్లాడారు. పేరయ్య గారికి గ్రంథాల సిబ్బంది పాఠశాల సిబ్బంది అభినందనలు తెలిపారు. శాశ్వత నమోదు కార్యక్రమంలో ప్రకాశం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆదిలక్ష్మి, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు, ప్రసన్న కుమారి గ్రంథ పాలకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## చిన్నగుడిపాడులో 'ఇది మంచి ప్రభుత్వం'



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని చిన్న గుడిపాడు గ్రామపంచాయితీ పరిధిలో తాసిల్దార్ శాంతి, గ్రామ నాయకులు నియోజవర్గం తెలుగు యువత అధ్యక్షుడు దొడ్డ శేషాద్రి, తెలుగుదేశ పార్టీ నాయకులు దొడ్డ రాజబాబు, కాకర్ల ధర్మారావు, ఇనేని మల్లికార్జున, పేమ్మసాని మల్లికార్జున, ముసులపల్లి వెంకటనారాయణ ఆధ్వర్యంలో మన మంచి ప్రభుత్వం అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది. ఇందులో భాగంగా ఇంటింటికి పాంప్లెట్స్ అందించి, స్టిక్కర్స్ అంటించడం జరిగింది. గ్రామ ప్రజలకి ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమం గురించి వివరించారు.

## ఫ్రీ హోల్డ్ భూములపై రీ వెరిఫికేషన్



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన తర్లుపాడు తహసీల్దార్ కార్యాలయంలో ఫ్రీ హోల్డ్ అసైన్మెంట్ భూములపై రీ వెరిఫికేషన్‌పై ఒంగోలు స్పెషల్ ఆఫీసర్ పౌరసరఫరాల, మేనేజర్ డిప్యూటీ కలెక్టర్ ఎంవీ సత్యనారాయణ తర్లుపాడు తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్, మండలంలోని విఆర్‌ఓ, సర్వేయర్లకు సమావేశం నిర్వహించి ప్రభుత్వ ఆదేశాల మేరకు తర్లుపాడు మండలంలో 3203 మంది లబ్ధిదారులకు గాను 5227 ఎకరాల అసైన్ ల్యాండ్ ఫ్రీ హోల్డ్ అయ్యిందని అందులో 94 లబ్ధిదారుల 194 ఎకరాలు భూమి ట్రాన్ సెక్షన్ జరిగిందని, 2003 సంవత్సరంకు ముందు అసైన్ మెంట్ కమిటీ ద్వారా ఎవరైతే లబ్ధిదారులు ఉండి అనువంశికంగా వస్తున్న వారికి కాకుండా ప్రభుత్వ ఆదేశానుసారంగా 2003 కమిటీ ముందు కాకుండా 2009, 2013 కమిటీ ద్వారా ఫ్రీ హోల్డ్ లిస్ట్‌లో ఉన్న వాటిపై రీ వెరిఫికేషన్ పారదర్శకంగా చెయ్యాలని మీ భూమి కార్యక్రమం లోపు అన్ని సబ్మిట్ చెయ్యాలని డిప్యూటీ కలెక్టర్ ఎంవీ సత్యనారాయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జయవర్ధన్, మండలంలోని విఆర్‌ఓలు, సర్వేయర్లు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంగా అడుగులు వేద్దాం : డాక్టర్ గ్లోరి యానెట్ సొపాటి



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: ఆంధ్ర ప్రేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రతి ష్టాత్మకంగా ఏర్పాటుచేసిన గ్రామసభలు లో భాగంగా బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ఆదేశా నుసారం పిట్టలవానిపాలెం మండలం, సంగుపాలెం గ్రామపంచాయతీ నందు బుధవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సభకు మండల అభివృద్ధి అధికారి శేషమాంబ, వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరి యానెట్, గ్రామ పార్టీ అధ్యక్షులు కడి యాల ప్రసాద్, పార్టీ నాయకులు,అభిమానులు, గ్రామ ప్రజలు గ్రామ సభకు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగి నది. ఈ సందర్భంగా డాక్టర్ గ్లోరి యానెట్ సొపాటి మాట్లాడుతూ వందరోజుల పరిపాలనలో ప్రభుత్వం ఎన్నో పథకాలు అమలు చేయడం జరిగినది. సామాజిక పింఛన్లు వేయి రూపాయలు పెంచుట, ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తారీకు జీతాలు చెల్లించుట, మెగా డీఎస్సీకి ఆదేశాలు ఇవ్వడం, ప్రకృతి విపత్తు వర దలను ఎదుర్కొవటం ఇంకా ఎన్నో మంచి కార్యక్ర మాలు చేయుట ఈ వంద రోజుల పరిపాలనలో జరిగి నది. ఇకముందు స్త్రీలకు ఉచిత బస్సు ప్రయా ణము, మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వటం, వరదలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లిం చుట, రోడ్లు మరమ్మతులు వేగవంతం చేయుట, 20 లక్షల ఉద్యోగాలు ఇచ్చుటకు ప్రణాళికలు సిద్ధప రుచుట ఇంకా అనేక కార్యక్ర మాలకు ప్రతిపా దనలు చేయుట గురించి వివరించారు. మరి ముఖ్యంగా స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంగా అధికారులు, మనందరం కలిసి పని చేయాలని సూచించారు. గతంలో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు విజన్ 2020 అంటే చాలా మంది నవ్వుకున్నారు. కానీ 2019 కి అభివృద్ధి చేసి చూపించిన విజనరీ నాయకుడు మన ముఖ్యమ ంత్రి ఇప్పుడు స్వర్ణాంధ్ర-2047 అనే విజన్ తో మన మందరం ముందుకు వెళ్లాలని స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలను చేరుటకు మనమందరం కలిసి పనిచేయాలని, ఇదే లక్ష్యంతో పరుగులు పెడుతున్న మన విజనరీ నాయకులు స్థానిక శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ 2029 కల్లా బాపట్లను అభివృద్ధిపథంలో నడిపించి, బాపట్లను రాష్ట్రంలో ప్రత్యేకమైన నదిగా చూపించాలనే లక్ష్యంతో ఈ 100 రోజుల ప్రజా పరిపాలనే ముఖ్యంగా పనిచేస్తున్నారు.గ్రామ సభ ఉద్దేశం సభలలో సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కారం చేయాలని అధికారు లను కోరారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి శేషమాంబ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అర్హుల ందరికీ అందాలనేది ప్రభు త్వ లక్ష్యం అని వివరించారు. వంద రోజులు పరిపాలన గురించి వివరించారు.గ్రామ సెక్రెటరీ సుజాత మాట్లా డుతూ ఇది మంచి ప్రభుత్వం అని చెప్పగా సభ మొత్తం ఏకగ్రీవంగా ఇది మంచి ప్రభుత్వం అని తెలి పారు.

## అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవాలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: తల్లిపాలలో పోషకాలు ఉంటాయని తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం ఆరోగ్యవంతమని ఐసిడిఎస్ సూపర్వైజర్ దేవకృపావరం అన్నారు. బుధవారం మండలంలోని పెదరాజుపాలెం పంచాయతీలోని అంగన్వాడీ కేంద్రం నందు పోషణమాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడం వలన బిడ్డ ఆరోగ్యకరంగా శక్తివంతంగా ఉంటారని అన్నారు. అదేవిధంగా పాలు, పండ్లు, ఆకుకూరలు, కోడిగుడ్లు తీసుకోవాలని వాటిలో పోషక పదార్థాలు ఎక్కువగా ఉంటాయని సున్నా నుండి 5సంవత్సరాల లోపు పిల్లలకు తల్లిపాలు పట్టించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రాథమిక పాఠశాల హెచ్‌యం లక్ష్మీనరసయ్య, సచివాలయం సిబ్బంది, పంచాయతీ పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## సొంత నిధులతో రంగులు వేయించిన వైద్యశాల సూపరింటెండెంట్



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ వార్డులో రోగులు గోడలను అశుభ్రపరచడంతో రంగులు వెలసిపోయి వికారంగా మారిపోయాయి. స్పందించిన సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ నాగమహేశ్వరి స్పందించి తన సొంత నిధులు 15 వేల రూపాయలు వెచ్చించి ప్రభుత్వ వైద్యశాలలోని సాధారణ వార్డులో రంగులు వేయించారు. ఈ మేరకు ప్రభుత్వ వైద్యశాలకు వచ్చే రోజులు రకరకాల తినుబండారాలు, గోడలపై వేస్తూ ఉమ్మి గోడలపై వేయడంతో గోడలు మరకలు పడి అశుభ్రంగా ఉండటంతో తాను నూతనంగా గోడలకు రంగులు వేయిస్తున్నట్లు తెలియజేశారు. అదేవిధంగా సామాజిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగుల సౌకర్యార్థం రక్షిత మంచినీరు అందించేందుకు దాతలు సహకరించాలని కోరారు. వైద్యశాల అభివృద్ధికి నిధుల కొరత ఉన్నందున దాతలు సహకరించాలన్నారు. దాతల సహృదయంతో స్పందించి వైద్యశాల అభివృద్ధికి దోహదపడాలని తెలియజేశారు.

## జనసేన ఇంచార్జి బెల్లంకొండ సాయిబాబు జన్మదిన వేడుకలు



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: పట్టణ జనసేన పార్టీ ఆఫీసు నందు జిల్లా కార్యదర్శి లంకా నరసింహ రావు ఆధ్వర్యంలో గిద్దలూరు నియోజకవర్గ ఇన్చార్జి బెల్లంకొండ సాయిబాబు జన్మదిన వేడుకలను ఘనంగా చేయటం జరిగినది. ఈ సందర్భంగా సాయిబాబా నిండు నూరేళ్లు ఆయురారోగ్యా లతో, జనసేనలో ప్రజలకు సేవ చేస్తూ మంచి మంచి పదవులు పొందాలని ఆకాంక్షించారు. మండల అధ్యక్షులు ముంతల మధు సుధనరెడ్డి, తాడిశెట్టి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి దమ్ము తిరుపాలు, చెట్టిచర్ల గ్రామ అధ్యక్షుడు మాచర్ల విశ్వ నాథ్ రెడ్డి మండల నాయకులు బాలీశ్వరావు, బండ్లమూడి సాయన్న, ఆకుల రమేశ్, దగ్గుపాటి భూపాల్, జీవన్, సలీం, దేరంగుల అంజ, నయాబ్ రసూల్ నాగేంద్ర, నార నారాయ ణ, బీజేపీ నాయకులు సంగమేశ్వరరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులను అభినందించిన పాఠశాలల సిబ్బంది



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: సోమ, మంగళవారంలలో మండలంలోని పెదరాజుపాలెం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండలస్థాయి క్రీడా పోటీలలో మండలంలోని సి.ఎస్.పురం, సి.నాగుల వరం, పెదరాజుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులు విశేష ప్రతిభ కనబరచి క్రీడల్లో రాణించారు. ఈ సందర్భంగా పెదరాజుపాలెం పాఠశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు అండర్ 14, అండర్ 17 విభాగంలో ఖోఖో, కబడ్డీ,వాలీబాల్ క్రీడలలో,సి.నాగులవరం పాఠశాల విద్యార్థులు బాలికల కబడ్డీ, ఖోఖో పోటీల్లో సిఎస్ పురం పాఠశాల విద్యార్థులు కబడ్డీ పోటీల్లో విశేష ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా బుధవారం బహుమతుల ప్రదానోత్సవంలో ప్రధానోపాధ్యాయుడు సురేష్ విజేతలకు బహుమతులు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సంద ర్భంగా సిఎస్ పురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఎం ఇఓ ఆర్.కొండారెడ్డి, హెచ్‌యం షేక్ ఖాదరున్నిసాబేగం, సి.నాగులవరం పాఠశాలలో పాఠశాల సిబ్బంది, పెదరాజు పాలెం పాఠశాలలో హెచ్‌యం సురేష్, సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

## క్రీడలతోనే నైపుణ్యం



దరి, మేజర్‌న్యూస్: క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు, దేహ ధారుఢ్యం పెరుగుతుందని, క్రీడాకారులలో దాగి ఉన్నా నైపుణ్యాన్ని వెలికి తీయవచ్చునని ఎం.ఈ.ఓ రఘు రామయ్య అన్నారు. నియోజకవర్గ స్థాయిలో క్రీడలు పోటీలు బుధవారం చందలూరు జిల్లా పరిషత్ హైస్కూల్ బుధవారం జరిగాయి. ఈ పోటీలను దర్శి ఎంఈఓలు, కాకర్ల రఘు రామయ్య, రమాదేవి, పాఠశాల హెచ్ ఎం గురు ప్రసాద్ క్రీడల పోటీలను ప్రారంభించారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల నుండి సుమారుగా 550 మంది క్రీడాకారులు హాజరై క్రీడా పోటీలలో పాల్గొన్నారు. సుమారు 40 మంది వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడల నిర్వహణలో పాల్గొన్నారు. పోటీ లను నిర్వహణలో పాలు పంచుకున్న వ్యాయామ ఉపాధ్యా యులు, క్రీడాకారులకు పాఠశాల పిడి సోము అంజిరెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

## వెంకయ్య ఆశ్రమంలో రావుల బాపయ్య అన్నదానం



మార్టూరు, మేజర్‌న్యూస్: గవర్నమెంట్ హాస్పిటల్ పక్కన రోడ్‌లోని వెంకయ్య ఆశ్రమంలో కొండమంజులూరు వాస్తవ్యులు మార్టూరు నివాసులు కీర్తిశేషులు రావుల సులోచన వర్ధంతి సందర్భంగా వారి భర్త రావుల బాపయ్య చౌదరి (ఆంధ్ర రాష్ట్ర విశ్రాంతి ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షులు) ఆశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేశారు.స్వీట్లు పండ్లు పంపి ణీ చేశారు. రావుల బాపయ్య మాట్లాడు తూ ఆశ్రమానికి అన్ని విధాలుగా సహా య సహకారాలు అందిస్తామని తెలిపా రు. ఈ కార్యక్రమంలో వారి కుమారులు, కోడళ్ళు, కుటుంబ సభ్యులు, డాక్టర్ కొర్రపాటి లక్ష్మీనారాయణ, ఆశ్రమ నిర్వాహకుడు తన్నీరు శివరాజేష్, పాల్గొన్నారు.

# సైన్స్ టాలెంట్ టెస్ట్ ప్రశ్నాపత్రాలు ఆవిష్కరణ



చీమకుర్తి, మేజరన్యూస్: చీమకుర్తిలోని జడ్పీహెచ్ గర్ల్స్ హైస్కూల్ నందు పాఠశాల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ ప్రశ్నా పత్రాల ఆవిష్కరణలి కార్యక్రమం చీమకుర్తి మండల జన విజ్ఞాన విజ్ఞాన వేదిక అధ్యక్షులు లినల్లూరి వెంకటేశ్వరరావులి అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా వచ్చిన చీమకుర్తి లిసీఐ.సుబ్బారావులి గారు మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక సైన్స్ ఆర్గనైజేషన్ సంస్థ. ప్రజలకు మూఢవిశ్వాసాల వల్ల కలిగే కష్టనష్టాల పట్ల అవగాహన కల్పించుటలోనూ, విద్యార్థులలో దాగివున్న సృజనాత్మతను వెలికితీయుటలోనూ, ముఖ్యపాత్ర పోషిస్తుందని చెప్పారు.అలాగే సైన్సు ఉద్యమాలు కూడా ప్రముఖ పాత్ర ఉండునని తెలియజేశారు. ఈ సందర్భంగా బాలికలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి బాలిక సమాజం పట్ల అవగాహన ఉండాలని, తల్లిదండ్రులను గౌరవించాలని, తల్లిదండ్రులు లేకపోతే మనము లేమని పెద్దలపట్ల గౌరవంగా, ఉండాలని మరియు ముఖ్యంగా సోషల్ మీడియాకి అనగా ఫేస్బుక్, యూట్యూబ్ తదితర సెల్ఫోన్ వాటికి దూరంగా ఉండాలని, ప్రస్తుత సమాజంలోని యువకులు దొరలవాట్లకు లోబడి బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నారు.కనుక వారిపట్ల అప్రమత్తంగా ఉండాలని,పాఠశాలలు గాని గ్రామాల్లో గాని ఏవైనా ఇబ్బందులు ఉంటే వెంటనే ఉపాధ్యాయులకు గాని పోలీసులకు తెలియజేయాలని చక్కగా చదువుకొని మీ భవిష్యత్తుకు మీరే బాటలు వేసుకోవాలని తెలియజేశారు. జిల్లా గౌరవ అధ్యక్షులు డాక్టర్ జవహర్ మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయంగా ఆలోచించాలని, దేనిని గుడ్డిగా నమ్మకూడదని ప్రతి విషయంలో ఆలోచన చాలా ముఖ్యమని దేశ చరిత్ర దేశ రాజకీయాల పట్ల కూడా అవగాహనతో ఉండి అన్ని పోటీ పరీక్షల్లో ముందుండాలని తెలియజేశారు. అదేవిధంగా పాఠశాలల మౌలిక వసతుల కల్పనకు తమ పాత్ర ఉంటుందని తెలిపారు.

ఎంఈఓ నరసింహారావు మాట్లాడుతూ విద్యార్థులు అంకిత భావంతో చదువుతూ, బాధ్యతగా ఉండాలని తెలియజేశారు. ఎంఇఓ శివాజీ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి గుడ్టచ్ బ్యాడ్ టచ్ని అవగాహనతో ఉండి, ఇంటిలో గాని,బడిలో గాని, సమాజంలో గాని ఇతర ఫంక్షన్లలో గాని అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. లిజెవివి కార్యదర్శి చలువాది రమేష్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి మూఢ విశ్వాసాల పట్ల అప్రమత్తతతో ఉండాలని శాస్త్రీయ ఆలోచనతో ముందుకు సాగాలని తెలియజేశారు. జెవివి సభ్యులు ఆంజనేయులు మాట్లాడుతూ విద్యార్థుల పత్రికలు చదవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మన్నం. సుబ్బారావు, దాసరి. సుబ్బా రావు, షేక్.శిలారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరస్వామి, వీరారెడ్డి,నాగ కుమార శర్మలి మాట్లాడుతూ విద్యార్థులు అనేక పోటీ పరీక్షల్లో పాల్గొనాలని తెలిపారు. అలాగే పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి ఖో ఖో లో సత్తా చాటాలి

### – రాష్ట్ర ఖో ఖో సంఘ కార్యదర్శి సీతారామిరెడ్డి

పంగులూరు, మేజర్న్యూస్: జార్ఖండ్ రాష్ట్రంలో షిండిగా పట్టణంలో ఈనెల 28 నుండి అక్టోబర్ 3 వరకు జరగనున్న యు-14 సబ్ జూనియర్స్ జాతీయస్థాయిలో ఖో ఖో పోటీలలో పాల్గొనే రాష్ట్ర జట్టు క్రీడాకారులంతా ఉత్తమ ప్రతిభ కనబరిచి సత్తా చాటాలని రాష్ట్ర ఖో ఖో అసోసియేషన్ కార్యదర్శి, కళాశాల పిడి మేకల సీతారామిరెడ్డి అన్నారు. పంగులూరు లోని ఎం ఎస్ ఆర్ అండ్ బి ఎం ఎం జూనియర్ కళాశాల ఆవరణలో ఎస్ ఆర్ ఆర్ ఖో ఖో అకాడమీ సీతారామి రెడ్డి ఆధ్వర్యంలో ఖో ఖో పోటీలలో పాల్గొనే రాష్ట్ర జట్టుకు గత పది రోజుల నుండి కోచింగ్ క్యాంప్ నిర్వహించారు.ఈ కోచింగ్ క్యాంపుకు అంతర్జాతీయ క్రీడాకారుడు ,అదిలాబాద్ పోస్టల్ అసిస్టెంట్ శివారెడ్డి, బాపట్ల జిల్లా డీఎస్ఎ కోచ్ జె. పౌలు కోచింగ్ ఇచ్చారని, ఖో ఖో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కుర్ర భాస్కరరావు, బి. కాశీ విశ్వనాథరెడ్డి తెలిపారు. రాష్ట్ర బాలికల జట్టుకు కృష్ణా జిల్లా యలమర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కూలులో కోచింగ్ జరిగిందని ,వారికి కోచ్ లుగా పి .ఎన్. సోమేశ్వరరావు, డి. రాజ్ కుమార్ లు వ్యవహరించారని, రాష్ట్ర కార్యదర్శి మేకల సీతారామరెడ్డి తెలిపారు. ఈ రెండు జట్లకు స్పోర్ట్స్ కిట్లను అందించారు తెలిపారు.బాలికలకు మేకల జయరామిరెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు మేకల సీతారామిరెడ్డి ,మేకల ఉషారాణి 25 వేల రూపాయలు ఖరీదు చేసే కిట్టును బహుకరించారు. బాలుర జట్టుకు మేకల జయరామిరెడ్డి జ్ఞాపకార్థం వారి మనవడు మేకల ప్రియదర్శన్ రెడ్డి (యూ.ఎస్.ఏ) మేకల రవీంద్రనాథ్ రెడ్డి (అడ్వకేట్ ఇంకొల్లు) 25 వేల రూపాయల ఖరీదు చేసే స్పోర్ట్స్ కిట్ ను బహుకరించారు. వీరికి క్రీడాకారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల



తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రావూరి రమేష్ బాబు, జడ్పిటిసి రాయిని ప్రమీల వెంకట సుబ్బారావు, చిలుకూరి వీరరాఘవయ్య, జాగర్లమూడి సుబ్బారావు, కళాశాల ప్రిన్సిపాల్ మేకల ఉషారాణి, పీడీ మేకల సీతారామరెడ్డి, కోచ్లు జే.పౌల్, శివారెడ్డి, జిల్లా ఖోఖో అసోసియేషన్ ట్రెజరర్ కే.హనుమంతరావు, పిడిలు వి, రఘుబాబు, బి. రమాదేవి, మేనేజర్ ఎస్ కె అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్ర ఖో ఖో బాలుర జట్టు

జాతీయస్థాయి ఖోఖో పోటీలలో పాల్గొనే క్రీడాకారుల వివరాలను సీతారామిరెడ్డి తెలియజేశారు. వీరిలో ప్రకాశం జిల్లా నుండి డి. బాజివలి, కే .వెంకట సాయి, వి. సాగర్, వి.నారాయణరెడ్డి, ఏ. శ్రీనివాస్, పి.వెంకటేశ్వర్లు. అనంతపురం జిల్లా నుండి పి .జ్యోతిరాము, కృష్ణాజిల్లా నుండి ఎన్ .భవాని శంకర్, శ్రీకాకుళం జిల్లా నుండి డి. రవి, తూర్పుగోదావరి జిల్లా నుండి ఎస్ .వీరేంద్ర, గుంటూరు జిల్లా నుండి బి. రామన్ పాల్, కర్నూలు జిల్లా నుండి ఆర్. బాలాజీ, విశాఖపట్నం జిల్లా నుంచి టి .శ్రుతిక్ సాయి, చిత్తూరు జిల్లా నుండి ఎస్. బద్రీనాథ్, నెల్లూరు జిల్లా నుండి ఎం .గౌతమ్ లు ఎంపికైనట్టు చెప్పారు. ఈ టీంకు కోచ్ లుగా శివారెడ్డి ,జే. పౌల్ , మేనేజర్ గా ఎస్.కే. అహ్మద్ వ్యవహరిస్తారని శ్రీనివాసరెడ్డి తెలిపారు.

## నూతన మున్సిపల్ కమిషనర్‌గా రామకృష్ణ

చీమకుర్తి, మేజరన్యూస్: చీమకుర్తి నూతన మున్సిపల్ కమిషనర్ గా రామకృష్ణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో చీమకుర్తి మున్సిపాలిటీలో శానిటరీ ఇన్స్పెక్టర్ గా పనిచేసే ప్రజల మన్ననలు పొందారు. నూతన కమిషనర్ను టిడిపి సీనియర్ నాయకులు సూరంపల్లి హనుమంతరావు కలిసి అభినందన తెలియజేశారు. నూతన మున్సిపల్ కమిషనర్ కు మున్సిపల్ ఉద్యోగులు సచివాలయ ఉద్యోగస్తులు మున్సిపల్ సిబ్బంది అభినందనలు తెలియజేశారు



## గృహ నిర్మాణాలు లక్ష్యాలు సాధించాలి



దర్శి మేజర్ న్యూస్. అధికారులు బృందాలుగా ఏర్పడి గృహ నిర్మాణాలు లక్ష్యాలను సాదించాలని, అలసత్వం వహించిన వారిపై తగు చర్యలు తీసుకుంటామని మండల స్పెషల్ ఆఫీసర్, మెప్మా పిడీ టి.రవి కుమార్ అన్నారు. మండల స్థాయి గృహ నిర్మాణ అవగాహన సమావేశం బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జరిగింది.

ఈ సందర్భంగా రవి కుమార్ మాట్లాడుతూ దర్శి మండల, నగర పంచాయతీ పరిధిలోని 20 లే అవుట్లో వచ్చే ఏడాది మార్చ్ 25 కల్లా నిర్మాణాలు పూర్తి కావాలని కోరారు.రూఫ్ కాస్ట్, రూఫ్ లెవల్ దశలో నిర్మాణంలో ఉన్నా ఉన్నా గృహాలు అక్టోబర్ 31 పూర్తి కావాలని కోరారు. యంపిడిఓ కుసుమ కుమారి మాట్లాడుతూ గృహ నిర్మాణాలుకు ఇసుక, సిమెంట్, కంకర్, మేస్త్రిలు, సెంట్రింగ్ దారులును ముందుగా సిద్ధం చేసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఎఈ షాకీర్ బాషా, ఈ.ఓ.ఆర్.డీ శోభన్ బాబు, ఎ.పి.ఓ కళ్యాణి సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయురాలుకు సన్మానం

సి.ఎస్.పురం, మేజర్న్యూస్: ఇటీవల ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లాఉన్నతాధికారులచే జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డు, ప్రశంసాపత్రం అందుకున్న కోవిలంపాడు ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న సిహెచ్ సునీతాదేవిని పలువురు సన్మానించారు. బుధవారం కోవిలంపాడు పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో సునీతాదేవిని సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం జరిగిన సమావేశంలో పలువురు మాట్లాడుతూ సమాజానికి అవసరమైన భావి భారత పౌరులను తీర్చిదిద్దుతూ అత్యంత గౌరవప్రదమైనది ఉపాధ్యాయ వృత్తి అన్నారు. అదేవిధంగా ఉపాధ్యాయవృత్తికి న్యాయంచేస్తూ విద్యార్థులను అన్నిరంగాల్లో రాణించే విధంగా విద్యాభివృద్ధికి కృషిచేసి పనిచేసిన పాఠశాలల పరిధిలో గ్రామస్థులు విద్యార్థుల అభిమానాన్ని పొంది జిల్లాస్థాయిలో ఉత్తమ అవార్డులు అందుకోవడం అభినందనీయమని ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న సునీతాదేవిని ఆదర్శంగా తీసుకుని ఉపాధ్యాయులు విద్యాభివృద్ధికి కృషిచేయాలని అదేవిధంగా జిల్లా స్థాయి అవార్డు అందుకుని పాఠశాలకు మంచిపేరు తీసుకువచ్చిన సునీతాదేవి గ్రామపంచాయతీ తరపున అభినందనలు తెలువుతున్నట్లు అన్నారు. ఈ సందర్భంగా ఎంఇఓ, పాఠశాల సిబ్బంది ఉత్తమ ఉపాధ్యాయులకు అభినందన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శివప్రసాద్, షేక్ బుజ్జి(సర్పంచ్), అమడసాని బాలకేశవరెడ్డి, పియంసి కాశయ్య, నారాయణరావు, నాగూర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## కె.వి పాలెంలో ఉచిత ఆయుర్వేదిక్ మెడికల్ క్యాంపు



చీమకుర్తి, మేజరన్యూస్: చీరుకుర్తి మండలంలోని కె.వి.పాలెం పంచాయతీలో స్వచ్ఛత హీ సేవాను పురస్కరించుకొని, ప్రాంతీయ ఉపసంచాలకులు, ఆయూష్ శాఖ, బోన్-3, ఒంగోలు మరియు సంతనూతలపాడు ప్రభుత్వ ఆయుర్వేదిక్ మెడికల్ ఆఫీసర్స్ కరుణాకరరావు. ఎం.డి. ఆయుర్వేదిక్ చీమకుర్తి మెడికల్ అఫిసర్ శకుంతల, ఎం.డి. ఆయుర్వేదిక్ సహకారంతో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపులో దీర్ఘ కాలిక వ్యాధులకు, పక్ష వాతం, మధుమేహం, చిన్నపిల్లలకు జ్ఞాపకశక్తికి, చ్యావన్ ప్రాస్ , అశ్వగంధ పునర్వ, అర్జున, టాబ్లెట్స్, లేహ్యాలు ఉచితంగా పంపిణ చేశారు. కార్యక్రమంలో పంచాయితీ సెక్రటరీ ఎం. శ్యాంకుమార్, సర్పంచ్ శ్రీనివాసరావు, గోరంట్ల ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

## యస్ఐ సుమన్‌ను కలిసిన మండల నాయకులు



సి.ఎస్.పురం, మేజర్న్యూస్: స్థానిక పోలీసుస్టేషన్ యస్ఐగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఆర్.సుమన్‌ను బుధవారం మండలంలోని వి.బైలు పంచాయతీ మాజీ సర్పంచులు యన్.సి.మాలకొండయ్య, సారె వెంకట సుబ్బయ్య, పలువురు టీడీపీనాయకులు కలిసి శాలువాలతో సత్కరించి అభినందన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతిఒక్కరు సహకరించాలని అదేవిధంగా గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలపై సమాచారం ఇవ్వాలని ప్రజాసమస్యలను పరిష్కరించడానికి ప్రత్యేక కృషిచేస్తానని ఎస్ఐ సుమన్ నాయకులకు తెలిపారు. ఈ సందర్భంగా యస్ఐను కలిసిన వారిలో గ్రామానికి చెందిన పలువురు టీడీపీ నాయకులు ఉన్నారు.

## శాప్ చైర్మన్‌కు తెలుగు యువత అభినందనలు



దర్శి, మేజర్న్యూస్: రాష్ట్ర శాప్ నెట్ చైర్మన్‌గా అనిమిని రవి నాయుడు రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. తిరుపతికి చెందిన రవి నాయుడును దర్శి నియోజకవర్గం తెలుగు యువత నాయకులు కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనను నియోజకవర్గం తెలుగు యువత అధికార ప్రతినిధి గుర్రం బాలకృష్ణ, బ్రహ్మం చౌదరి, తెలుగు యువత నాయకులు కలసి పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రను రవి నాయుడు ముందుండి నడిపించారు. యువగళం పాదయాత్రలో నియోజకవర్గంకు చెందిన పలువురు యువకులు వాలంటీర్లుగా పనిచేశారు.

## స్వచ్ఛతా హి సేవ అవగాహన ర్యాలీ



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి పురపాలక సంఘం, మెప్మా, గుడ్ హెల్ప్ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం స్వచ్ఛతా హి సేవ అవగాహన ర్యాలీని కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ కనిగిరి పట్టణం పురపాలక సంఘం కార్యాలయం నుంచి పామూరు బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. రామాలయం వీధి వద్ద మానవహారం నిర్వహించి ప్రజలకు పరిసరాల పరిశు భ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్,హెల్త్ ఇన్స్పెక్టర్ చెన్నకేశవులు, ఎఈ కోటేశ్వరరావు, సి.ఎమ్.ఎమ్ రఘు, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ రమేష్ బాబు, జిఎస్ అండ్ జిడికె ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవ కుమార్, మెప్మా సిబ్బంది, పొదుపు సంఘాల మహిళలు, మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత



కనిగిరి, మేజర్‌న్యూస్: స్వచ్ఛత హి సేవలో భాగంగా బుధవారం కనిగిరి పట్టణంలోని దుకాణాలు, మార్కెట్ ప్రదేశాలలో శుభ్రపరిచి పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా బొడ్డు చావిడి మార్కెట్ సెంటర్, దుకాణాల దగ్గర పరిసరాలను శుభ్రపరిచి బ్లీచింగ్ చల్లడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత మన ఆరోగ్యానికి భద్రత అని తెలిపారు. కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్, హెల్త్ ఇన్స్పెక్టర్ చెన్నకేశవులు, శానిటరీ సెక్రటరీలు, గుడ్ హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి రమేష్ బాబు, జిఎస్ అండ్ జిడికె ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవ కుమార్, సచివాలయం సిబ్బంది, దుకాణదారులు పాల్గొన్నారు.

## జడ్పి చైర్‌పర్సన్ వెంకాయమ్మకి జడ్పిటీసి కస్తూరిరెడ్డి శుభాకాంక్షలు



కనిగిరి, మేజర్‌న్యూస్: జిల్లా జడ్పీ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ తన మూడేళ్ల పదవీ కాలాన్ని విజయవంతంగా పూర్తి చేసుకుని, నాల్గవ వసంతంలోకి అడుగుపెడుతున్నారు. ఈ సందర్భంగా కనిగిరి జడ్పీటీసి సభ్యులు మడతల కస్తూరిరెడ్డి బుధవారం జడ్పి చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు సంగటి మహేంద్ర రెడ్డి, పోలక సిద్ధారెడ్డి, వెంకటేశ్వర్లు, శశి తదితరులు ఉన్నారు.

## ఇన్నర్ వీల్ క్లబ్ వృద్ధులకు అన్నదానం



మార్టూరు, మేజర్‌న్యూస్: ఇన్నర్ వీల్ క్లబ్ కోలలపూడి శతాబ్ది అధ్యక్షురాలు కందిమళ్ల నిర్మల వారి తల్లిదండ్రులు కందిమళ్ళ చౌదరి సీతారాములు జ్ఞాపకార్థం అమ్మ ఆశ్రమంలో వృద్ధులకు అన్నదానం జరిపించారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ కోలలపూడి సభ్యులు పాల్గొన్నారు. పలుసార్లు వృద్ధులకు అన్నదానం జరిపిస్తున్న ఇన్నర్ వీల్ క్లబ్ వారికి ఆశ్రమం అధ్యక్షులు గుంటుపల్లి చందు ధన్యవాదాలు తెలియజేశారు.

# దళిత వాడలో నీటి ఇక్కట్లు



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఉమ్మారెడ్డిపల్లె గ్రామంలో గల పాలెంలో నీరు లేక ఇబ్బందులు పడుతున్నారని, పలుమార్లు పంచాయితీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకున్న దాకలాలు లేవని, ఎస్సీ పాలెం ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు జల జీవన్ మిషన్ ఉమ్మారెడ్డిపల్లి గ్రామంలో అన్ని వాడలకు వేశారు మా దళిత వాడకు జలజీవన్ మిషన్ వర్తించదా అని పాలెం ప్రజలు వ్యక్తం చేశారు. మీకు దగ్గరలో నీటి బోర్ ఉందికధ అని జలజీవన్ మిషన్ ద్వారా ఇంటిటికి కొళాయి ఎందుకు అని అన్నారు అని ప్రజలు వ్యక్తం చేశారు. దగ్గరలో పేరుకే బోరు ఉందని నీరు వచ్చే పరిస్థితి లేకుండా చిల్ల చెట్ల పొదల్లో ఇరుక్కొని పోయి దర్శనం ఇస్తుందని బోరు రిపేర్ చేసే నాథుడే లేక నెలలు తరబడి అలానే చెట్లలో ఉందని ఎస్సీ పాలెం ప్రజ లు ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా సంబంధిత అధికా రులు స్పందించి నిర్లక్ష్యం వహిస్తున్న అధికారిపై చర్యలు తీసుకొని నీటి సమస్యను పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

# సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించాలి: మిరియం



ఉలవపాడు, మేజర్‌న్యూస్: తిరుపతి తిరుమల వెంకటే శ్వర స్వామి లడ్డు తయారీలో కల్తీ జరిగిందని జరుగు తున్న వ్యవహారంపై వెంటనే సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించాలని ఉమ్మడి ప్రకాశం జిల్లా యాదవ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు మిరియం శ్రీనివాసులు బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మన దేశంలోనే ప్రసిద్ధిగాంచిన వెంకటేశ్వర స్వామి ప్రసాదం భక్తులకు ఎంతో ఇష్టమని, ఏ దేవస్థానంలో రుచి కమ్మ దనము దొరకదని అలాంటి లడ్డు ప్రసాదంపై జరుగుతున్న ప్రచారంపై కాలయాపన చేయకుండా విచారణ జరిపి నిజనిజాలు తేల్చాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లోని ప్రజలు, ఇతర రాష్ట్రాల్లోని వెంకటేశ్వర స్వామి భక్తులు తీవ్ర ఆందోళన చెందుతు న్నారని శ్రీనివాసులు ఆవేదన వ్యక్తంచేశారు. తప్పు చేసిన వారు ఎంతటి వారైనా వెంకటేశ్వరస్వామి ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని శ్రీనివాసులు తెలిపారు.

# సత్తా చాటిన జడ్పీ విద్యార్థినీలు



వేటపాలెం, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పందిళ్ళ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు వేటపాలెం మండల స్థాయి 14-17 బాల బాలికల స్కూల్ గేమ్ సోమవారం ప్రారంభమైనాయి. ఈ పోటీలలో వేటపాలెం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచారు. అథ్లెటిక్స్ అండర్ 14 విభాగంలో ఎల్ వైష్ణవి (8క్లాస్) 100మీ, 200మీ 400మీ 800మీ 1500 మీ,హై జంప్‌లో కూడా ప్రథమ స్థానంలో నిలిచింది. షాట్ పుట్ విభాగంలో కే. గాయత్రి మొదటి స్థానం, డిస్కస్ త్రో రెండవ స్థానం, పి. బిందు మొదటిస్థానంసాధించారు. అండర్ 17 అథ్లెటిక్స్ విభాగంలో వి.చందన 200 మీ. 400 మీ. 800 మీ. 1500 మీ. 3 వేల మీటర్ల పరుగు పందాలలో మొదటి స్థానం, అలానే లాంగ్ జంప్‌లో కూడా మొదటి స్థానం సాధించింది. పి.పూజిత రెండవ స్థానం, జావలిన్ త్రోలో మొదటి స్థానం, రిలే నందు బాలికల జట్టు రెండవ స్థానం పొందారు. బాలుర విభాగంలో వై ఋషి నందన్ జావలిన్ త్రో ప్రథమ స్థానం లాంగ్ జంప్‌లో ఎం.శివారెడ్డికి ద్వితీయ స్థానం దక్కాయి. అండర్ 14 బాల బాలికల యోగా మొదటి స్థానం వాలీబాల్‌లో ద్వితీయ స్థానం, బాలికల కబడ్డీలో ప్రథమ స్థానంలో నిలిచారు. గేమ్స్‌లో వాలీబాల్ నందు ద్వితీయ స్థానం, బాలికల కబడ్డీలో ప్రథమ స్థానంలో నిలిచారు. అండర్ 17 విభాగంలో యోగ, కబడ్డీలో మొదటి స్థానం, వాలీబాల్ ద్వితీయ స్థానం సాధించారు. ఈ విజేతలు అందరూ 26వ తేదీన పందులపల్లిలో జరుగు కాన్సెన్సీ ఎస్‌జి ఎఫ్ గేమ్స్‌లో పాల్గొంటారు. గెలుపొందిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు ఫణి కుమార్, వ్యాయామ ఉపాధ్యాయినిలు ఏ.కోటేశ్వరమ్మ, జే.శ్రావణి, ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

# వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని డి.ఐ.ఓ ఆకస్మిక తనిఖీ



ఉలవపాడు, మేజర్‌న్యూస్: కరేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో జరుగుతున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని డి.ఐ.ఓ డాక్టర్ ఉమా మహేశ్వరి బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. సంబంధిత వ్యాక్సిన్ సరళిని, రికార్డులను ఆమె పరిశీలించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఓపి విభాగాన్ని, వ్యాక్సినేషన్ గదిని, వ్యాక్సిన్ నిలువ చేసే పద్ధతిని ఆమె పరిశీలించారు. గర్భవతులకు పిల్లలకు ఇచ్చే వ్యాధి నిరోధక టీకాలు ఎవరికి మిస్ అవ్వకుండా ఇవ్వాలని సూచించారు. గర్భవతుల రికార్డుల ను పరిశీలించారు. ప్రస్తుతం సీజన్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఈఓ లక్ష్మీనారాయణ ఏఎన్ఎంలు గాయత్రి, పద్మ ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జడ్పి హైస్కూల్లో చెకుముకి టాలెంట్ టెస్ట్



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: చెకుముకి టాలెంట్ టెస్ట్ విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీయడా నికి ఎంతగానో ఉపయోగపడుతుందని జన విజ్ఞాన వేదిక మండల గౌరవ అధ్యక్షులు కోదాటి కోటేశ్వరరావు పేర్కొ న్నారు. స్థానిక జడ్పీ హైస్కూల్లో బుధవారం జేవీవీ ఆధ్వర్యం లో పాఠశాల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్న సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని మూఢనమ్మకాలను పారదో లాలని ఆయన విద్యార్థులను కోరారు. అనంతరం హైస్కూ లు ప్రధానోపాధ్యాయురాలు ఉమామహేశ్వరి ప్రశ్న పత్రాల ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి.సుబ్బారావు, కే.రజని, బి.రాధ, ఎం.నాగవేణి, జెవివి ప్రతి నిధి ఏ.సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు. మం డలంలో మొత్తం 15 పాఠశాలల్లో చెకుముకి టాలెంట్ టెస్ట్‌ను నిర్వహిం చగా 900 మంది విద్యార్థులు పాల్గొన్నారు. పాఠశాల స్థాయి లో ప్రథమంగా నిలిచిన వారు అక్టోబర్ ఒకటో తేదీన జరుగు మండల స్థాయి టాలెంట్ టెస్ట్‌కు అర్హత సాధిస్తారని తెలిపారు.

## సంక్షోభంలో కూడా సుపరిపాలన

యద్దనపూడి, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వంద రోజులు పూర్తి అయిన సందర్భంగా ప్రజలకు చేసిన మంచి, సంక్షోభంలో సంక్షే మం చేసిన రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా బుధవారం పర్చూరు నియోజ కవర్గంలోని, యద్దనపూడి మండలం పూనూరు గ్రామంలో జరిగిన కార్యక్రమంలో పూనూరు గ్రామ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## దేశాయిపేటలో 'ఇది మంచి ప్రభుత్వం'



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దేశాయిపేట గ్రామపంచాయతీ నందు బుధవారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం, స్వర్ణాంధ్ర ఏ2047 కార్యక్రమములకు సంబంధించి గ్రామ సభ నిర్వహించడం జరిగినది. ఈ గ్రామ సభకు వేటపాలెం మండల అభివృద్ధి అధికారి ఎంపీఎస్ శర్మ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో దేశాయిపేట గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ పి.రామ్ కుమార్, ఎలక్ట్రికల్ ఏడి జె.శ్రీనివాసరావు, పంచాయతీ రాజ్ డిఈఈ స్వర్ణ శేషయ్య, ఎంఈఓ వెంకటసుబ్బయ్య, అగ్రికల్చర్ ఏవో ఇజ్జగిరి కాశీ విశ్వనాథ్, తెలుగుదేశం పార్టీ నాయకులు నిమ్మన పిచ్చయ్య, బుద్ధి బసవాచారి, వెంగళ భరత్, మాచర్ల సాంబశివరావు, కొలుకుల అయ్యప్ప, ఎర్ర మల్లేశ్వరి జనసేన పార్టీ నాయకులు బుద్ధి శ్రీహర్ష, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ మద్యం అమ్ముతున్న ఇద్దరు వ్యక్తులు అరెస్ట్



ఉలవపాడు, మేజర్‌న్యూస్: అక్రమ మద్యం కలిగి ఉన్న ఇరువురి వ్యక్తులను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు స్థానిక ఎస్ఐ అంకమ్మ బుధవారం తెలిపారు. పోలీసులు వివరాల మేరకు మండలంలోని చాకిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద మోచెర్ల గ్రామానికి చెందిన పచ్చిపాల వినోద్,కావలి మండలం ముసునూరు గ్రామానికి చెందిన అడపాల మనోజ్ కుమార్ హైస్కూల్ వద్ద అమ్ముటకు ప్రయత్నం చేస్తుండగా ఎస్ఐ వారిని అదుపులోనికి తీసుకొని వారి దగ్గర ఉన్నా సుమారు 93 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. మద్యం సీసాలు గోవా నుండి తెప్పించిన అక్రమ మద్యంగా గుర్తించి, లోకల్‌గా అమ్ముటకు ఇద్దరు వ్యక్తులకు ఇచ్చిన వ్యక్తి నెల్లూరుకు చెందిన బుజ్జి అలియాస్ అబ్దుల్ అజీజ్ వ్యక్తిని అరెస్టు చేయవలసి ఉందని ఎస్సై తెలిపారు.

## ఉచిత ఉపాధ్యాయులకు శిక్షణ

కనిగిరి, మేజర్‌న్యూస్: స్టూడెంట్స్, టీచర్స్, ఎడుకేటర్స్, పేరెంట్స్ (స్టెప్) ఆధ్వర్యంలో అక్టోబర్ 4,5,6 తేదీలలో ఉచిత ఉపాధ్యాయ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామని స్టెప్ సమన్వయ కర్త డాక్టర్ కెటిసి పాపారాయుడు ఒక ప్రకటనలో తెలియజేశారు. శిక్షణా తరగతులు తుళ్ళూరు మండలం నెక్కళ్లు గ్రామంలో ఉన్న ధ్యాన మందిరంలో మూడు రోజుల పాటు జరుపుతామని ఇందులో పాల్గొనే ఉపాధ్యాయులకు మెటీరియల్, సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పాల్గొన దలచిన ఉపాధ్యాయులు 9640290066, 8332977207 నంబర్లకు ఫోన్ చేసి తమ పేర్లను నమోదు చేసుకోవాలని డాక్టర్ కెటిసి పాపారాయుడు తెలిపారు.